గవర్నమెంటు బాండుల క్రయ విక్రయములు
నాలుగవ గవర్నమెంటు ఆఫ్ యిండియా 3% 1958-55 అండ్ 1963-65 డిఫెన్సులోను బాండ్లు,
మాచే కొనబడును, అమ్మబడును. వివరములకు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారాగాని, స్వయముగాగాని యీ క్రిందివారిని సంప్రదించవలయును.
Manager, INDUSTRIAL & COMMERCIAL CORPORATION,
Share and Stock Exchangers, Gouri Stalls, Bhavanarayan St,
BEZWADA.

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY, 26-1-1944 No. 250

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి సామానులకు నమ్మకమైన స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తకొబజార్, పి. టి. మద్రాసు.

లెనిన్‌గ్రాడు యుద్ధానికి నాజీల విపుల సన్నాహాలు

స్టరయ రష్యా రక్షణ కుతుదియత్నం

'పుష్కిన్' ప్రాంతంలో సోవియట్ పురోగమనం

మాస్కో, జనవరి 25:—

ఇల్మెనుసరస్సుయొక్క నైరృతి కొనయందున్న పింస్కు నగరం జర్మనులకు చాలా గట్టి ఆయువుపట్టు. అది పోతే, జర్మనులఆక్రమణలోనున్న స్టరయా రష్యాకు దెబ్బతగులుతుంది. అందువల్ల పింస్కును ఎట్లాగైనా రక్షించుకొనుటకు జర్మనులు ప్రబలసన్నాహములు చేస్తున్నారు. కొత్తదళములను అచటకు తీసికొనివచ్చుచున్నారు.

లెనిన్గ్రాదునగరమును మూడువైపులను జర్మనులు ముట్టడించి చాలాకాలము ఆ నగరాన్ని దిగ్బంధనం చేసి ఆవరించారు. లెనిన్గ్రాదు నుంచి పడమటివైపుకు దక్షిణంవైపుకు ఉత్తరవైపుకు పోయే రైలుమార్గము లన్నియు చాలావరకు జర్మనుల వశమందుండెను. ఇప్పుడా రైలుమార్గములన్నియు క్రమక్రమంగా తిరిగి రష్యనుల వశమగుచున్నవి. ఇప్పుడు లెనిన్గ్రాదు చుట్టును 20 మైళ్ల ప్రాంతమంతయు శత్రువిశ్శేషమైంది. అందువల్ల క్రాస్నోగ్వార్డీస్కు వద్దనున్న జర్మనుసేన పశ్చిమంగా పారిపోవుటకు రైలుమార్గములేక బంధింపబడినది. ఇంకా 27 మైళ్లు తూర్పుగా ఉన్న టూస్నో వద్దకూడా జర్మనుసేన బంధింపబడినది.

స్లూస్కుకు 8 మైళ్లు తూర్పుగానున్న క్రాస్నీ చోరువద్దకూడా జర్మనుసేన బంధింపబడినది.

పుష్కిన్‌వైపు పోవుచున్న రష్యనుసేన గాచినా అను పట్టణమును ముట్టడించుచున్నది. ఆ పట్టణ పరిసరములో ఇప్పుడు పోరాటం జరుగుచున్నది. ఆంబ్రోషినో రైలుస్టేషనును పట్టుకొనెను. చుడోవోటా స్నో రైలుమార్గమును రష్యనులు ఆవరిస్తున్నారు. లెనిన్గ్రాదు-నొవోగ్రాదు రైలుమార్గమువెంట రష్యనుసేన తీవ్రంగా పురోగమించుచున్నది. పుష్కిన్‌వైపు పోవుచున్న ఆ రంగంలోనే తీవ్రపోరాటం జరుగుచున్నది. 3 జర్మను రెజిమెంట్లు ఒక పోరాటంలో ధ్వంసమైనవి.

నొవోగ్రాదు వాయవ్యంగా తీవ్రపోరాటం జరిగినపిమ్మట స్టెఖోవోను రష్యనుసేన ఆక్రమించెను. ఇంకా ముందుకుపోయి చుబోవోకు టోస్నోకు మధ్యనున్న మరికొన్ని రైలుస్టేషనులను ఆక్రమించెను. వినిట్సాకు తూర్పుగా జర్మనుల ఎదురుదాడులు అనేకము తిరిగివేయబడెను. జనవరి 24 వ తేదీని అన్నిరంగాలలోను 80 జర్మను టాంకులు, 71 జర్మను విమానాలు ధ్వంసమైనవి.

బొలివియా ప్రభుత్వాన్ని ఆమోదించం

బ్రిటను, పెరూ లప్రకటన

లండను, జనవరి 25:—

బొలివియాలో నేర్పడిన కొత్త ప్రభుత్వాన్ని, బ్రిటిషుప్రభుత్వం ఆమోదించదలచుకొనలేదని, బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్ గారు కామన్సు సభలో ప్రకటించారు. దక్షిణ అమెరికా రాష్ట్రాలలో నొకటగు పెరూ ప్రభుత్వంకూడా, బొలివియా ప్రభుత్వాన్ని గుర్తింపనని ప్రకటించింది.

నిరాధారమగు అపోహలు

వాషింగటనులో, బొలివియా ప్రభుత్వ ఆంతరంగిక రాయబారిగనున్న ఫెర్నాండో ఇటువాల్డీగారు, కొత్త బొలివియా ప్రభుత్వాన్ని మిత్రరాజ్యాలు ఆమోదింప నిరాకరించుటను విమర్శిస్తూ - కొత్త ప్రభుత్వం బొలివియా ప్రజలు స్వచ్ఛందముగనెలకొల్పుకొనినదనీ యిదివరకటి ప్రభుత్వాలన్నిటికంటే, ఇదే ప్రజాశయాలనెక్కువగ సంతృప్తిపరుస్తూ ప్రజావిశ్వాసాన్ని చూరగొనినదనీ తెలియచేశాడు. కొత్త ప్రభుత్వం నెలకొనినతోడనే అక్షరాజ్య ప్రతినిధులపై గట్టిచర్యల గైకొని అమెరికా మొదలగు ప్రజాప్రభుత్వాలతో కలసి పనిచేయు సంకల్పమును వెల్లడించినది. నిరాధారమగు అపోహలచే అట్టి ప్రభుత్వమును ఆమోదింప నిరాకరించుట తప్పని ఫెర్నాండోగారన్నారు.

ఇండియాకు లోకోద్ధరణ సంఘ సహాయం

అమెరికా ప్రతినిధుల సభ సిఫార్సు

వాషింగటను, జనవరి 25:—

లోకోద్ధరణ సంఘం సహాయం చేయవలసిన ప్రాంతములలో ఇండియాను కూడా చేర్చుకోదగునని అమెరికా ప్రతినిధుల సభలో (శాసనసభలో) లోకోద్ధరణ వ్యవహార చట్టానికి సవరణ ఆమోదింపబడినది.

మిత్రమండలి మిలిటరీ వ్యవహారమునకు ముఖ్యమైన ఏ ప్రాంతములో నైనను క్షామం లేక వ్యాధివల్ల జనం బాధపడే యెడల వారికి సహాయం చేయదగునని సవరణలో నివరింపబడినది. 1350,00,00,00 డాలర్ల వ్యయం బాధితుల సహాయార్థం ప్రతినిధుల సభ శాంక్షన్ చేసింది.

ఈ సొమ్ముపై కంట్రోలును విదేశాంగమంత్రి చేతిలో వుంచవలెననిరిపబ్లికనులు, ప్రెసిడెంట్ చేతిలో వుంచవలెనని డెమొక్రాట్లును పట్టుపట్టిరి. చివరకు డెమొక్రాట్లపక్షం పట్టు నెగ్గింది.

లోకోద్ధరణసంఘం ఏ ప్రపంచ ప్రభుత్వానికి వ్రాతిపదికా అని విమర్శకులు కొందరు ప్రశ్నించారు. వివిధజాతుల మధ్య పరస్పరసహకారాని కిదే మార్గమని సంఘ పక్షపాతులు సూచించారు.

భారతప్రజలకు అమెరికా ప్రజల సందేశం

జె. జె. సింగ్ ప్రకటన

వాషింగటను, జనవరి 25:—

అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించిన సవరణ అమెరికా ప్రజల నుండి భారత ప్రజలకు సద్భావ సందేశంగా జె. జె. సింగ (ఇండియా లీగు అధ్యక్షుడు) భావిస్తున్నాడు.

ఆ సవరణకనుక సభలో ఆమోదం పొందకపోతే జపాను ప్రచారకులకు మరింత సహాయం కలిగేదని ఆయన ప్రకటించాడు.

సవరణపాఠంలో ఇండియాపేరు ప్రత్యేకంగా ప్రకటించకపోయినప్పటికి తప్పకుండా ఇండియాకు అది అనువర్తిస్తుందని ఆయన అభిప్రాయపడినాడు.

దక్షిణాఫ్రికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, ఇంకా అనేక దేశముల ప్రతినిధులు ఇండియాకు లోకోద్ధరణ సంఘం సహాయం చేయడానికి అనుకూలురుగా వున్నారనీ, సంఘానికి ఉపాధ్యక్షుడైన అమెరికా ఉప విదేశాంగమంత్రి ఏ. బెర్లే మే నెలలో జరిగే సంఘ కార్యవర్గ సమావేశంలో ఈ సంగతి చర్చకు తీగలడనీ ఆయన ప్రకటించాడు. లోకోద్ధరణసంఘం ఈ సారి సమావేశమైనపుడు ఈవిషయమై ఇదివరకు తాము చేసిన నిర్ణయమును తప్పక పునర్విచారణ చేస్తుందని ఆయన ఆశించాడు.

బొబ్బిలిరాజాగారిపై దావా

రాజాం మునసబుకోర్టు తీర్పు

రాజాం, జనవరి 25:

శ్రీ బొబ్బిలిరాజాగారు మరి 8 మందిపై 8 వారుగంటి అప్పారావుగారు తెచ్చిన పెద్దకేటికి దావాలో స్థానిక జిల్లాకోర్టు మునసబు ఎ. యల్. నరసింహారావుగారు సోపేరుగ్రామం మెలెవరం హక్కులు శ్రీ రాజాగారివే అని తీర్పుచెప్పిరి.

గాంధీజీ లేఖలో రాజీకి అవకాశం

దురాక్రమణదారులందర్ని ప్రతిఘటించాలి

మీరాబెన్‌కు వ్రాసిన లేఖలో అన్నివిషయాలు స్పష్టంగా వున్నాయి

ఢిల్లీ పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీమతి సరోజినీదేవి ప్రసంగం

ఢిల్లీ, జనవరి 25:—

శ్రీమతి సరోజినీనాయుడుగారు, సుమారు 2గంటలసేపు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు, కాంగ్రెసువైఖరిని అధికారికత్యా స్పష్టపరచెను. ఈమె ఆరోగ్యం సరిగా లేకున్నను ఇండియాలో రాజకీయపరిస్థితుల మార్పును గమనించుటకు అవకాశముండెను.

"కేవలం జెయిలునుండి బయటికిరావడం గూర్చి పవిత్రమగు పద్ధతి విడిచి రాజీపడుట కన్న మేమంతా జెయిలులో చనిపోవుటైనా నాకిష్టమే. మేముచేసింది తప్పని దృఢనిశ్చయం కలిగేవరకు వెనుకంజవేయలేము." అని ఆమె తెలిపెను.

గాంధీజీ లేఖలో రాజీ సూచన

"ప్రభుత్వానికి కాంగ్రెసుకి కలిగిన వైరుధ్యం తొలగించుటకు ఏమి చేయగలం?" అని ఒక విలేఖరి అడుగ ఆమె బదులు చెప్పుచు, గాంధిమహాత్ముడు వైస్రాయికి పంపిన జబాబులో రాజీకి అవకాశముండెను. ప్రభుత్వంవారిమనసెరిగినవారి నెవరినైన తనవద్దకు పంపి, తాను తప్పుచేసినట్లు ఒప్పించి, తరువాత తాను వర్కింగుకమిటీ సభ్యులను కలుసుకొనుటకు అవకాశ మిమ్మని గాంధిగారు కోరియుండిరి. ఆ సూచనకు భిన్నంగా యేమీచేయరాదు.

ఇండియాలో దౌర్జన్యం చెలరేగుట కాంగ్రెసు ఆదేశానుసార మనియు, కాంగ్రెసు మహాత్మగాంధియు జపానుపట్ల సుముఖంగా నున్నారనియు గల సూచనలు కేవలం నిరాధారములు అని ఆమె తెలిపెను.

"ఇంకను ఎవరయిన ఆమాట లన్నచో అది శుద్ధ అబద్ధమయిన దుర్భావమయని చెప్పకతప్పదు. బయటనున్న వర్కింగుకమిటీ సభ్యులాలను సేనాకర్తనే అనుటచే అధికారిత్యా సేను చెప్పగల దేమంటే, మేము జపానుకి అనుకూలంగా నుండలేదు సరికదా ఎటువంటి విదేశీదురాక్రమణకును అనుకూలురుగా లేము; అది యే విదేశానికి సంబంధించిన దురాక్రమణ చర్యయైనా సరే, మన దేశం ఆక్రమింపదలచిన ఏ జాతికైన మేము విరోధులమే. ఆ విషయంలో మాలో రెండు అభిప్రాయాలు లేవు.

దురాక్రమణ దాడులతో రాజీలేదు

1942 మేనెలలో బరిస్సాలో రక్షణాధికారులకు సహాయం చేయుచుండిన మీరాబేను, అచటిపని గూర్చి రిపోర్టు పంపి, దానితో బాటు మహాత్మగాంధిగారికి ఒక ప్రశ్నావళి పంపెను. బరిస్సాలో అధికారులు తూర్పు నుండి విదేశీయులదాడి వచ్చునని భయపడితే, అపుడు భారతీయప్రజలు యేమి చేయాలి. వారి వైఖరి యెట్లుండాలను విషయమున ఆమె ప్రశ్నించెను. మహాత్ముడు ఆ ప్రశ్నావళికి జబాబు వ్రాయుచు, స్పష్టమగు సూచనలు చేసెను. దాడివచ్చిన దేశీయులతో ఎటువంటి రాజీ కూడదనియు, వర్తకం వాణిజ్య సహకారములేవీ చేయరాదనియు వారు ఉత్తరువుచేసిరి.

ఈ లేఖనుగూర్చి గాంధిగారి ఉపవాస సమయమునవనే వింటిని. అప్పుడు గాంధిమహాత్ముడు జపానుకి అనుకూలుడని మీరాబెనుని సందేశహరిగా ఉపయోగించెనని చెడుప్రచారం జరుగుచుండెను.

రాజప్రతినిధికి మీరాబెన్ లేఖ

అందుచే మీరాబేను వైస్రాయికి లేఖ వ్రాసి అందు, గాంధిగారికి పంపిన ప్రశ్నావళి, దానికాతని జబాబు కూడ చేర్చి పంపి, యిట్టి అబద్ధప్రచారము జరుగుచున్నందుకు అందు తన పేరు గూడ చేర్చుచున్నందున ఆంగ్లస్త్రీయైన తాను చాల సిగ్గుపడుచున్నానని ఆమె వైస్రాయికి తెలిపెను. వైస్రాయి అందినట్లుగూడ వ్రాయలేదు. ఈప్రశ్నావళియు జబాబులుకూడ త్వరలో ముద్రించి ప్రకటించునని సరోజినీనాయుడుగారు తెలిపిరి. తద్వారా వర్కింగు కమిటీ జపానుకి ప్రతికూలమనియు, దాడివచ్చు యే జాతివైనా ప్రతికూలమనియు, అన్ని రకాలదాడులకు, అన్ని రకాలదోపిడులకు ప్రతికూలమనియు రుజువు కాగల దనిరి.

'సామాన్య ప్రజలకు హాటెంటాలు లేవరో జూలూ లేవరో తెలియదు. చీనావాడికి రష్యావాడికి భేదం తెలియదు. అట్టి అమాయకులు బెంగాలు కరువువంటి దుస్థితిలో తమ పక్షపాతాన్ని చేసినవారం తాన్నీ మీరు తలనిభాయింపవచ్చు. బెంగాలులో యిపు డట్టివైఖరి ప్రబలింపేమో నాకు తెలియదు. అది వుంటే ప్రమాదమే, తొలగించాలి. కాని ఆలోచించగల ప్రజ, కాంగ్రెసువారు, గాంధిమహాత్ముడును సంబంధించినంతవరకు వారు ఒకరిని శరణుడుగనూ లేదు. వారి కొకరు శరణ్యమివ్వనూ లేదు.

గాంధీజీ మంత్రాంగంలేదు

గాంధిమహాత్ముడు వార్ధాలో నుండి వర్కింగు కమిటీవారు క్విట్ఇండియా సూచన లంగీకరింపకుండా మంత్రాంగం చేసెనను నిందల గూర్చి ప్రశ్నింపగ ఆమె యిట్లు తెలిపెను:-

"గాంధిజీ ఢిల్లీ వెడలిపోయినాక వారితో మాకు ఉత్తర ప్రత్యుత్తరములు లేకుండెననే నాకు జ్ఞాపకం. వర్కింగు కమిటీవారు యిష్టం వచ్చినట్లు నిర్ణయించుకోవచ్చును, ఆ నిర్ణయంతో తా నెట్టి జోక్యం కలిగించుకోనని మహాత్ముడు చెప్పిపోయెను.

ఈనోటీసుతో పనిలేదు

అధికారులకు సరోజినీ దేవి సమాధానం

లాహోర్, జనవరి 26:—

నేడుదయం లాహోర్ రైల్వేస్టేషనులో శ్రీమతి సరోజినినాయుడు దిగగానే అధికారులు అందజేసిన ఒక నోటీసును ఆమె తిరిగి పంపించివేసింది. తన నైద్యునిసలహా ప్రకారం తను ఏవిధమైన ప్రజాహిత కార్యక్రమారంభంలోనూ పాల్గొన దలచుకోలేదనీ, అందుచేత తనపై జారీచేసిన నోటీసు అమలులో లేనట్లేననీ ఆమె తెలియజేసింది.

శ్రీమతి సరోజినీదేవి సభలలో ప్రసంగించరాదనీ, ఊరేగింపులలో పాల్గొనరాదనీ నోటీసు తాత్పర్యం. పత్రికలకు ప్రకటన లేవీ చేయరాదనీ, జిల్లామేజస్ట్రేటు అనుమతిలేనిదే అయిదుగురికి మించివున్న ఏకూటమిలోనూ ఆమె ప్రసంగించరాదనీ నోటీసులో వివరించబడినది.

ఇక్కడ జబ్బుగావున్న తన కెల్లెలిని మిస్ భటాచార్యాయను చూడడానికి శ్రీమతి సరోజినీదేవి వచ్చింది. తన ఆరోగ్యం సరిగాలేనందున సాధారణమైన ఇష్టాగోష్ఠి కూటమినిసైతం తలపెట్టవద్దని ఆమె కెల్లెలితో ఈవరకే చెప్పివున్నది.

రోము నగరములో కర్ఫ్యూ ఉత్తరువు అమలు

అమెరికన్ సేనలు కాసినో ప్రవేశించినవి

ఇటలీయుద్ధంలో భారతసైనికుల బలపరాక్రమాలు

లండన్, జనవరి 25:—

మిత్రసేనల తాలూకు గస్తీదళములు కొన్ని రోమునగరమునకు 25 మైళ్ల దూరములోనున్నవని కొలంబియా బ్రాడుకాస్టు విలేఖరి సేపిల్సనుండి నేటి రాత్రి ప్రకటించెను. అమెరికను సేన తాలూకు గస్తీదళములు కాసినోనగర పరిసరములలోనికి ప్రవేశించిన పనియు మరొకపర్యాయము ఇచట మిత్రమండలికి పరిస్థితులు అనుకూలించినపనియు ప్రకటించెను.

రోముకుదక్షిణంగా సముద్రతీరమునవి లేవు ప్రదేశములలో మిత్రసేనలు దిగెనో అచటినుండి లోతట్టుగా 12 మైళ్లు ముందుకుపోయినవి. కాని యింతవరకు శత్రుసేనల ప్రతిఘటనము హెచ్చుగా తటస్థించలేదు. సెట్రూనో అనే సముద్రతీర ప్రదేశమువద్ద మిత్రసేనలు మొదట దిగి, ఆస్థావరమును వెంటనే బలపరచుకొనెను. ఇప్పుడు ఫిరంగులు, టాంకులు, సేనలు ధారాప్రవాహంగా అక్కడ దిగుచున్నవి. ఇక్కడినుంచి రోమునిమీదకు దండయాత్ర సాగించవలసి యున్నది. ఇచట మిత్రసేనలు విశేషంగా యుద్ధసామగ్రులను దింపుచున్నవని జర్మను రేడియోకూడా ప్రకటించినది. మిత్రమండలి సైనికాధికారులు అనుకొన్నదానికంటె ఎక్కువ వేగంగానే సేనలను దింపుచున్నారు. 15 మైళ్ల దూరములోనుంచి శత్రువులు కొలదిగా ఫిరంగులు కాల్చారు.

బ్లేరియాలో సోఫియా సమీపంలో ప్రట్టావద్ద రైలుమార్గముల మీదను యుగోస్లేవియాలోని స్కోజీమీదను మిత్రవిమానాలు బాంబులువేసెను. 15శత్రువిమానాలు పడగొట్టబడెను. 11 మిత్రవిమానాలు కన్పించుటలేదు.

గారిగ్లియానో నది దిగువభాగంలో అమెరికనుసేనల తాలూకు బ్రిటిషు పటాలములు దాటినచోట కొలదిగ విస్తరించినవి.

ఇచట మింటూర్నోవద్ద మరణించిన జర్మనుసైనికుల సంఖ్య అపారంగా ఉంది. ఇక్కడ చాలా ఘోరయుద్ధం జరిగింది. ఒక జర్మను డివిజనులో సగం నాశనమైంది.

అంజియో లేవులో సముద్రమునందు నీటిగనులు నాటబడెను. కాని మిత్రసేనల సప్లయిలు యుద్ధసామగ్రులు దిగుచుసేయున్నవి.

భారతీయసైనికులు బ్రిటిషు అష్టమదళములో చేరి యుద్ధరంగంలో పురోగామువైపుమొన్నలలో పోరాడుచున్నారు.

రోమునగరంలో విద్రోహుల చర్యలనిరోధించుటకు అచటి జర్మను అధికార్లు రాత్రి 7 గంటలనుంచి ఉదయం 6 గంటల వరకు వీధులలో ఎవ్వరూ తిరుగరాదని ఉత్తర్వుచేసిరి.

రోమునగరానికిన్ని రోముకు దక్షిణంగా ఉన్న కాసినోప్రాంతంలో జర్మను లేర్పరచుకొనియున్న గస్టావ్‌దుర్గ్రేణికిన్నీ మధ్యనున్న రస్తాలను మిత్రసేనలు ఛేదిస్తున్నాయి. గస్టావ్‌దుర్గ్రేణివద్ద లక్ష జర్మను సైన్యం ఉన్నది.

అమెరికను సైనికులు కాసినోలో ప్రవేశించారు

కాసినోపట్టణంలో అమెరికను గస్తీసైనికదళములు ప్రవేశించెను. కనుక దక్షిణరంగంలోనుంచి జర్మనుసేనలు ఉపసంహరింపబడుచున్నవనుట కిది సూచనగా నున్నది.

'నాకేమీ తెలీదు'

భారత దేశ ప్రతీకారం: దక్షిణ ఆఫ్రికా ప్రధాని ప్రకటన

కేప్‌టవున్, జనవరి 25:

దక్షిణాఫ్రికా వాసులైనా, ఇక్కడ తయారయ్యే వస్తువులమీద భారత కేంద్రప్రభుత్వంగానీ, రాష్ట్రప్రభుత్వాలుగానీ ఏమైనా ప్రతీకారచర్య తీసుకున్నవా అని నేడు దక్షిణాఫ్రికా అసెంబ్లీలో సభ్యులు ప్రశ్నించగా ప్రధాని ఆ విషయం తన కేమీ తెలియదని చెప్పాడు.

అధినివేశ ప్రధానుల సమావేశము

లండను, జనవరి 25:—

బ్రిటిష్ సామ్రాజ్యంలోని అధినివేశ రాజ్యాల ప్రధానమంత్రుల సమావేశం జరపాలని బ్రిటిషు ప్రధాని చర్చిల్ ఒకసంవత్సరంగా ప్రయత్నం చేస్తున్నాడు ఇంతవరకూ అది సాధ్యంకాలేదు. దక్షిణాఫ్రికా ప్రధాని స్మట్సు లండన్ వచ్చినప్పుడు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్రధానులకు తీరికలేకపోయింది లండన్ రావడానికి. ఇప్పుడు అంతా సమావేశానికి "రాగలము" అని తెలియజేసినారు. లండన్‌లో ఏర్పాట్లు ఇంచుమించు పూర్తి అయినవి. వీరంతా 1937 లో ఒకసారి సమావేశమైనారు.

ఈ సమావేశం ఎందుకు? అని అడిగితే సమాధానం దొరకటం దుర్లభం. ఒక కార్యక్రమం అంటూ ఏమీలేదు. ఫలానావిషయంమీద చర్చిస్తారు అని కూడా చెప్పడానికి వీల్లేదు. పరస్పరావసరాలకు సంబంధించిన విషయాలమీద చర్చలు జరుగుతపని తెలుస్తోంది.

"బ్రిటిషుసామ్రాజ్యతత్వంపై ఆఖరి దాడి"

లండనులోని ఇండియాలీగు కార్యదర్శిలేఖపై ఒక ఆంగ్లేయుని వ్యాఖ్య

లండన్, జనవరి 25:—

"ఆగస్టు 1942 లో 'అల్లరులు' ప్రారంభమైనప్పుడు ఇక్కడ రాజకీయపక్షాలు, కాంగ్రెసువారిబాధ్యత ఏమీలేదని కేవలం ప్రభుత్వం నిర్బంధవిధానంవల్లనే జరిగినయ్యనీ చెపుతూవచ్చారు. బ్రిటనులోని భారత కాంగ్రెస్ వాదులసంఘం కార్యదర్శి ఎ. ఎస్. బోస్ గారి సంతకంగల ఒక సర్క్యులర్ ఇప్పుడే నేను చూచాను. గాంధీజీ ఆజ్ఞానుసారం బ్రిటిషు సామ్రాజ్యంమీద ఆఖరిదాడి ప్రారంభమైందనీ బెంగాల్‌లో కావాలని క్షామపరిస్థితుల కల్పించి ఈ తిరుగుబాటును అణచివేసినారనీ ఇందులో వుంది. ప్రస్తుతపు క్షామం ఎంతకాలంగానో జీర్ణించిఉందనీ, ఇలా క్షామం ఏర్పడుతుందనీ భారతీయులు ఎన్నడో చెప్పారన్న ప్రకటనకూ ఈవైపు అభిప్రాయాలకూ సమన్వయం చేయడం కష్టంగావుంది. అంతేగాదు సైనిక సహాయంవల్ల పరిస్థితులు చక్కబడ్డవనే అభిప్రాయానికి కూడా ఇది విరుద్ధంగా వుంది."

అని హెచ్. జి. రావిన్‌సన్ గారు లండన్ టైమ్సుకు ఒక లేఖవ్రాసినారు.

సామ్రాజ్య పార్లమెంటరీసంఘసభ

లండను, జనవరి 25:—

ఈనెలన కామన్సు భవనమునందు సామ్రాజ్యపార్లమెంటరీసంఘసభలో ఇండియా రాజకీయాలు గూర్చి శ్రీరాజా మధోలేగారును, భారతదేశ యుద్ధయత్నాల గూర్చి ఎం. గయసుద్దీన్ గారును ఉపన్యాసములొసగిరి. ఇండియా సహాయ్య కార్యదర్శి మన్‌స్టరు ప్రభువు అధ్యక్షత వహించెను.

పసిఫిక్ రాజ్యాల సభ

న్యూఢిల్లీ, జనవరి 25:—

పెసిఫికునందలి మిత్రరాజ్యాల సభ 1945 సం॥ జనవరిలో జరుగునని తెలియుచున్నది. కాని బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫెయర్సు యాజమాన్యమున జరుగనున్న సామ్రాజ్య దేశముల సభ జూనులోగాని, సెప్టెంబరులోగాని జరుగును. దీనిలో భారతదేశమునకు ప్రాతినిధ్య ముండును. తేదీలు ప్రకటింపగానే భారతదేశ రాయబారవర్గ నియామకము జరుగును.

ఏ లూరు మునిసిపాలిటీ, ఏ లూరు.

టెండరు నోటీసు

దిగువ చూపిన రోడ్లకు పైన బిటుమెన్ సెమిగ్రౌట్ వేయుటకు 10-2-1944 మ॥ 3-0 గం॥ లోపుగా దిగువవారికి చేరులాగున సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములు గల స్పెసిఫికేషను, టెండరు ఫారములు రు. 5/-లు చెల్లించి దిగువ సంతకము చేసిన వారివద్దనుండి తీసికొనవచ్చును. టెండర్లు అచేరోజున సా॥4గం॥లకు తెరవబడును.

1. కృష్ణాకెనాల్ కడిగట్టు వైపురోడు (మిగిలినభాగం) అంచనా మొత్తం రు 3,450/-
2. చెరువుగట్టు రోడు (మిగిలిన భాగము) ... ... రు 5,150/-
3. పోస్టుఆఫీసు రోడు; మెయిన్‌బజారు రోడు జంక్షన్ నుండి కృష్ణా కెనాల్ రోడు జంక్షన్ వరకు: అంచనా మొత్తము ... రు 18,000/-
4. పవరుపేటలో 16 క్రాస్ రోడు ... ... రు 7,050/-
5. పవరుపేటలో 7 క్రాస్ రోడు ... ... రు 11,850/-

పదును పనులకు కావలసిన బిటుమెన్ యిదివరకే నిలవయుండునదైనది. అది డిపార్టుమెంటు ద్వారా సప్లయి చేయబడును.

మున్సిపల్ ఆఫీసు,
ఏలూరు, 20-1-1944.

ఎన్. అంకన్న,
కమీషనరు.

జాతీయప్రభుత్వం వెంటనే స్థాపించాలి

నిమ్నజాతుల మహాసభ తీర్మానం

పాట్నా, జనవరి 25:—

జాతీయప్రభుత్వం వెంటనే స్థాపించాలని అఖిలభారత నిమ్నజాతుల మహాసభ కార్యవర్గంవారు యిక్కడ జనవరి 23 వ తేదీన ప్రారంభమైన సభలో ఒక తీర్మానం గావించిరి. భారతదేశ ఆక్రమణను తొలగించుటకు బ్రిటిషుప్రభుత్వం కపటం విడిచి యత్నించనందుకు నిరసనము తెలుపుతూ కాంగ్రెసునాయకులు విడుదలయితే తప్ప దేశములో ఆహారపరిస్థితిక్లిష్టత తొలగజాలదనే అభిప్రాయమును సభవారు సూచించిరి. నిమ్నజాతులవారు యితరమతాలను స్వీకరించుట అడ్డుపరచి వెనుక మతాంతరులైనవారిని తిరిగి సంఘంలో చేర్చుకొనే ప్రయత్నము చేయుటకొక కమిటీ నియమింపబడెను.

కలకత్తా, జనవరి 25:—

కలకత్తా ఆసుపత్రులలో నిన్న 12 మంది నిరాధారులను రోగులు మరణించిరి. 25 మందిని క్రొత్తగా చేర్చుకొనిరి. 20 మందిని పంపివేసిరి.

INDIAN - GLUE
For the best quality and most competitive prices please write in English to:--
S. LYAL & SONS.,
26/88, Kirachi Khana, Cawnpore.

REMENSTRUATION
"REGULATOR" instantly reopens any nature of stopped menses quite safely and easily most positively within 2-3 hours, Stamp guaranteed—100 per cent success. Absolutely harmless. Highest references. Rs 10/9.
GANGA PRASAD LABORATORY.
(Estd. 1872) Dept 100. Dacca(Bengal)

కావలెను

ఆంధ్రదేశమంతటా అర్హులైన జగ్గు కావలెను. కష్టపడి పనిచేయువారికి మంచి జీతము కమీషను యివ్వబడును.

ఇంతవరకు పూర్తిచేయబడిన వ్యాపారం 3½ కోట్లకు మించినది.

వివరములకు :

పీపిల్సు ఇన్స్యూరెన్సు కంపెనీ, లి॥ 30, మూర్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

ఎస్. ఎస్. చార్లు. ఏ.ఎస్. మూర్తి,
ఎఫ్.ఆర్.ఇ.ఎస్.(లండన్) పబ్లిక్ కీపర్,
బెజవాడలోనూ ఆఫీసుఎదురుగా. రాజమండ్రి.

నోటీసులు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1944-45 వ సంవత్సరమునకు విజయనగరం మ్యునిసిపల్ కౌన్సిల్ వారికి వుండుకున్న Miscellaneous demands అనగా స్లాటరుహౌస్సు, బస్సు అండు కార్టు స్టాండులు, మ్యునిసిపల్ పార్కులో కిల్లీలు వగైరా సామానులు అమ్ముకొనుటకున్నూ ఇంకా తదితరమైన పాటలు పబ్లికు గా 26-1-44 తేదీ మొదలు వేలం చేయబడును. పాటదార్లకు కావలసిన వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో భోగట్టా చేసుకలయును.

మ్యునిసిపల్ కమిషనరు,
మ్యునిసిపల్ ఆఫీసు, విజయనగరం.

శ్రీకాకుళం సబు జడ్జీ కోర్టులో
O. S. 46/39 E. P. 92/42

వాది:-పాలకోటేటి శేషారామమ్మ.
ప్రతివాదులు:-రాపల్లి బలరామస్వామి వగైరాలు.

వేలాం యిస్తియాదు దాఖలా ప్రతి

వాదులు తా॥ కూసేరు గ్రామంలోని యు 1900 బలలో యు 2-50 ట్లుగాక విగతా మెట్టు, మేరక, వగైరాలు మొత్తం యు 1897-50 ట్లు భూములు శ్రీకాకుళం సెంట్రల్ నాజరుగారి ఆఫీసువద్ద 13-3-44 తేదీ వుదయం 10 గంటలు లగాయతూ వేలాం పాట ప్రారంభమగును. వివరములు నాజరుగారి ఆఫీసులో దొరుకును.

శ్రీకాకుళం. 20-1-44. వెంట్రాప్రగడ సూర్యారావుపంతులు, వాదితరఫు వకీలు.

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
O. S. 197/43

వాది:—పొట్లపాడు నారాయణరెడ్డి సాక్షి దేవనబండ పత్తికొండ తాలూకా.

ప్రతివాది:— కేశిడ్డిగారి చిన్న వెంకటరెడ్డి సాక్షి దోర్నలుడికి పత్తి తాలూకా.

ఈ నెంబరులో వాది ప్రతివాది పైన దావా వాకి దాఖలుకొనుటకు దాఖలుచేసినాడు. కోర్టువారు సబ్‌స్టిట్యూటు సర్వీసుకు ఉత్తరువు చేసినారు 5-2-44 తేదీ వాయిదా వేసినారు. ఆ తేదీన వున్న యెడల వాయిదారోజు పగలు 10 గంటలకు హాజరై మనిని చేసుకోవలెను. లేనియెడల యెక్సు పార్టీగా డిక్రీ అవును.

పి. ఆర్. వెంకట్రామయ్య,
అడ్వొకేటు.

బహిష్టు యెందువల్ల నిలిచిపోయిన "చతుర్వర్ధిని" ఒక్కదినములో చక్కనరికి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కచేయును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధి" "చర్యత" శాశ్వతమునకు రు 3 కాలాన్కరం రు 1-8 పోస్టేజి అ.12.
Kayiraj R. CHAKRAVORTY. (A. P. M.)
24, Debendra Ghose Road, Calcutta.

ప్రేమ లేఖలు
(నూరు భాగములు)
ఇందులో గగుర్పాటు గలిగించు 24 ప్రేమ లేఖలు కలవు. తప్పక చదువదగినవి. ఖరీదు రు 3/- లు. ఒకనెలవరకు తగ్గింపు ధర పోస్టేజితో రు 2/- లు.
ఉచితరములో దీనితోపాటు, మంచి అందకత్తెల ఫొటోలెట్టు ఒకటి ఉచితముగా పంపబడును. 4(2.69)
KARTAR SINGH ATISH,
2, Lal Chawk, Lahore.

HONEY
Naturestonic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ శు॥ ద్వితీయ
1944 సం॥ జనవరి 27 గురువారం

శు॥ ద్వి సా 6-11 భరణి సా 5-4 వర్జ్యం రా 11-45 ల 1-15 కు

శు॥ తృతీయ జనవరి 28 శుక్రవారం

శు॥ తృ మ 3-49 శర మ 3-23. వర్జ్యం రా 9-21 ల 10-51 కు

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ ప్రథమ
బుధవారము

అనుచితం అశాస్త్రీయం

సురేశవైద్యాగారిని నిర్బంధముగ సైనికసేవలోనికి ఈడ్చుటకు బ్రిటిషు ప్రభుత్వాధికారులు వైకొనిన చర్య, భారతీయుల కాగ్రహమును కల్గించుటయే గాక, అంతర్జాతీయ న్యాయశాస్త్రమునకు గూడ విరుద్ధము. వైద్యాగారు, పలువత్సరములుగ నాంగ్లదేశమునందున్నను, తనను ఆంగ్ల పౌరునిగ పరిగణింపవలెనని గాని బ్రిటిషు దీవులయందు వసించు ఆంగ్ల పౌరులకు గల పౌరస్వత్వముల నొసగవలెనని గాని ఎప్పుడును గోరియుండలేదు. అందుచే నత డాంగ్లదేశమున తన పని కొరకెంతకాల మున్నను భారతీయుడుగ పరిగణింపబడవలెనే గాని, ఆంగ్ల పౌరునిగ పరిగణించుటకుగాని, ఆంగ్ల పౌరుల కుద్దేశింపబడిన నిర్బంధ సేవానిబంధనలను భారతీయులకు విధించుటకు గాని, బ్రిటిషు ప్రభుత్వమునకు న్యాయశాస్త్ర సమ్మత మగు నధికారమేమాత్రమును లేదు.

నిర్బంధ సేవా నిబంధనలనమలు జరుపు విషయమున, స్వదేశీయులగు పౌరులకును, కార్యార్థులై దేశములోనికి వచ్చియుండు అన్యజాతీయులగు ప్రజలకును, ప్రపంచమునందలి ప్రతి ప్రభుత్వమును విచక్షణ గావించుచునే యున్నది. ఉదాహరణకు బ్రిటనునే దీసుకొనుడు. ఆంగ్ల దేశమున నిపుడు అమెరికావంటి స్వతంత్ర దేశముల ప్రజలును, ఐర్లండు, దక్షిణాఫ్రికాలవంటి అధినివేశముల ప్రజలునుగూడ నివసించుచున్నారు. తమ నిబంధవల ప్రకారము వారందరును గూడ, ఆంగ్ల సైనికపటాలములలో చేరవలసినదని, బ్రిటిషు ప్రభుత్వము నిర్బంధించుట లేదు. అన్యజాతీయపౌరులనా విధముగ బలాత్కారముగ ఆంగ్ల సైనికపటాలములలో చేర్చుకొను అధికారము బ్రిటిషుప్రభుత్వమునకు లేదు. సర్వజనాంగీకారమునందు, చిరకాలముగ మన్నింపబడుచున్న ఈ యంతర్జాతీయ ధర్మమును బ్రిటిషు ప్రభుత్వము భారతీయుల పట్ల నుల్లంఘించుట ఏమాత్రమును మంతవ్యము గాదు. ఒక్క భారతీయులపట్లనే గాక, ఆస్ట్రేలియా, కెనడా మొదలగు అధినివేశముల పౌరుల సందర్భమునను సామ్రాజ్యమందలిఇతరప్రాంతముల నుండి వచ్చువారి సందర్భమునను గూడ ఇట్టి నిర్బంధము నమలు జరుపుచుంటిమని బ్రిటిషుప్రభుత్వాధికారులు చెప్పవచ్చును. కాని, ఆ యధినివేశములకును భారతదేశమునకును చాల భేదము గలదు. ఆస్ట్రేలియా, కెనడాలయందు గూడ నిర్బంధ సైనికసేవా నిబంధనలమలునం దున్నవి. ఆంగ్ల దేశమునం దున్న తమపౌరుల కట్టినిబంధనలమలు జరుపవెచ్చునని ఆ యధినివేశ ప్రభుత్వము లంగీకరించినవి. భారతదేశము విషయ మట్లిది గాదు. ప్రస్తుత మీ దేశమునందున్న బ్రిటిషు అధికారవర్గ ప్రభుత్వము నకు ప్రజలను నిర్బంధసైనిక సేవకు బలాత్కరించుటకు అధికారము గలదా యను విషయ మనుమానము. ఒకవేళ అట్టి అధికార మున్నదని అంగీకరించినను గూడ—భారత ప్రభుత్వ మీ దేశమున నింకను నిర్బంధ సైనిక సేవను విధించు చట్టములను గావింపలేదు. ఇటులనే దక్షిణాఫ్రికా యందును, ఐర్లండు నందును గూడ, అచటి జాతీయ ప్రభుత్వములు నిర్బంధసైనికవృత్తి నమలు జరుపలేదు. ఆకారణముచే బ్రిటిషు ప్రభుత్వము, ఆంగ్లదేశమున గల దక్షిణాఫ్రికా పౌరులకు నిర్బంధసైనిక సేవా నిబంధనను వర్తింపజేయ లేదని అంగీకరించెను. అట్టిచో, అట్టి స్థితియందే యున్న భారతీయుల యెడల మాత్రము నిర్బంధసైనికసేవ నెటులమలు జరుపదలచిరో విచిత్రముగ నున్నది.

అంతియగాక, పార్లమెంటులో స్వతంత్ర కార్మికపక్షనాయకు డగు జేమ్సు మాక్స్‌టన్‌గారు నుడివినటుల, నైతికముగ గూడ బ్రిటిషు ప్రభుత్వ చర్య గర్హింపవలసియున్నది. ఈ మహాసంగ్రామము పట్ల భారతీయుల వైఖరి బ్రిటిషు ప్రభుత్వమునకు దెలియనిది గాదు. భారతప్రజా బాహుళ్యమున లత్యధిక సంఖ్యాకుల విశ్వాసాభిమానముల చూరగొనిన కాంగ్రెసు — బ్రిటిషు ప్రభుత్వము జాతీయ ప్రభుత్వమును నెలకొల్పిననే తప్ప యుద్ధ ప్రయత్నములయందు తోడ్పడరా దని నిశ్చయించినది. 10 కోట్ల మహమ్మదీయులకు ప్రాతినిధ్యము వహించుచున్న దని బ్రిటిషు నాయకులు దెలుపుచుండు ముస్లింలీగు గూడ యుద్ధప్రయత్నముల పట్ల ఇంచుమించు అట్టి వైఖరినే అనుసరించెను. భారతీయులకు స్వాతంత్ర్యము కోరుచున్న జాతీయనాయకులను అధికారవర్గము కారాగారములందు బంధించి యుంచుచున్నది. అట్టి స్థితిలో, ఇష్టము లేని భారతీయులను సైనిక పటాలముల లోనికి బలాత్కారముగ ఈడ్చుకొని పోవుట కంటె అకార్యముండదు. అనుచితమును అశాస్త్రీయమును ఆగునీ విధానమును బ్రిటిషుప్రభుత్వము వెంటనే ఉపసంహరించుకొనునని నమ్మెదము.

స్టీల్ కమిషనరు నియామకం

భారతవాణిజ్యసంఘపు అధిక్షేపణ

న్యూఢిల్లీ, జనవరి 25:

స్టీల్ కమిషనరు పదవికి ఫ్రాంక్ పాల్‌గారిని, ఆసిస్టెంటు కమిషనరు పదవికి ఇండిమాక్కల్లంగారిని, బొగ్గు కమిషనరు పదవికి పి. సి. యంగ్‌గారిని నియమించినందుకు భారతదేశ వాణిజ్య సంఘము ఫెడరేషను ఆక్షేపణ దెలుపుతూ బ్రిటిషు అధికారులతో వారలకు విశేషసంబంధం యుండుటవల్ల వారు తమ ఉద్యోగధర్మమును న్యాయముగా నిర్వహింతురా అని సందేహం కలుగుచున్నదని దెలిపెను. భారతీయులను గాక యితరులను అట్టి ఉన్నత పదవులలో నియమించినందుకు యీ సంఘము అసమ్మతి దెలుపుచున్నది.

రాకపోకలు

మద్రాసు, జనవరి 26:

సర్ యం. స్టాన్లీగారు నిన్న సాయంత్రం బరోడానుండి, సర్ హెన్రీ హాలోవాడ్గారు కలకత్తానుండి చెన్నపురికి తిరిగి వచ్చిరి.

స్టేషన్ జి. టి. ని. హార్వెగారు నిన్న సాయంత్రం గుంటూరుకు ఖాన్ బహదూరు జనాబ్ హుసేను గారు బెజవాడకు, శ్రీ యస్. కె. కృపాలనిగారు బెంగ్లూరుకు వచ్చిరి.

శ్రీ సి. రాజగోపాలాచారిగారు యీ వేళ ఉదయం హైదరాబాదుకు అచ్చట లేపు ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాస మిచ్చుటకు వెళ్ళిరి.

స్వాతంత్ర్య దినం

దేశమంతటా అరెస్టులు

అహ్మదాబాద్, జనవరి 26:

స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించి ప్రత్యేకసంచికను ప్రచురింపరాదని 'గుజరాత్ సమాచార్' తాత్కాలిక సంపాదకులపై అధికారులు ఉత్తరువులు జారీచేశారు (ఈ పత్రిక సంపాదకులు ఇంద్రవదన్ తాకూర్‌గారు జైలులో వున్నారు). పత్రిక ప్రచురిస్తూవుండే ప్రతులను పోలీసులు తీసుకెళ్లారు.

అదే విధంగా, ఈ నగరంనుంచి వెల్వడు 'సందేశ్', 'ప్రభాత్', 'భారత్' దైనిక దేశభక్త పత్రికలపై ఆంక్షలు విధింపబడినవి.

పత్రికల హర్తాల్

స్వాతంత్ర్యదిన సంచికలకు సంబంధించి జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులు జారీ అయిన తర్వాత 'గుజరాతీ దిన పత్రిక'లు రెండు 'సందేశ్', 'సమాచార్' వెల్వడలేదు. మిగతా రెండు పత్రికలు 'ప్రభాత్', 'భారత్' మామూలుగానే వెల్వడినవి.

పత్రికాకార్యాలయం సీలు

నాగపూరు, జనవరి 25:

'సావధాన్' (హిందీ వారపత్రిక) కార్యాలయాన్ని పోలీసులు సోదాచేసి, సీళ్లు వేసి మూతవేసేశారు. జనవరి 24 వ తేదీగల పత్రిక ప్రతులను, అదే తేదీగల గుజరాతీ దైనిక పత్రిక 'జన్మభూమి' ప్రతిని పోలీసులు పట్టుకెళ్లారు.

ఇద్దరు వలంటీర్ల అరెస్టు

కరాచీ, జనవరి 25:

కాంగ్రెసు పతాకములను అమ్ముకుండి నందుకని నేడుదయం ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరు కాంగ్రెసు వలంటీర్లని అంటున్నారు. వారికి మేజస్ట్రేటు కోర్టులో 75 రూపాయలు జరిమానా విధించారు. జరిమానాచెల్లించేదిలేదని ముద్దాయిలు ప్రకటించగా, వారిని ఆరువారాలు శిక్ష అనుభవించడానికి జైలుకు పంపించారు.

హీరాలాల్ జెతాలాల్, ఈశ్వర్‌లాల్ మోతీలాల్‌గార్లను నేటి సాయంత్రం అరెస్టుచేశారు. జెతాలాల్‌గారికి, జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు ధిక్కరించినందుకని, ఇదివరలో రెండు పర్యాయములు శిక్ష విధించారు.

పోలీసుల ఆధీనంలోని భవనంమీద కాంగ్రెస్ జండా

కరాచీ, జనవరి 25:

పోలీసుల ఆధీనంలో వున్న కాంగ్రెసు భవనం కాంపౌండులో జాతీయ పతాకాన్ని కొందరు కాంగ్రెసు సేవకులు ఎగురవేసి వచ్చారని తెలియవచ్చింది. దరిమిలాను పోలీసులు జండాను తీసివేశారు. పోలీసు బందోబస్తు జాస్తి అయింది. కాంగ్రెసు భవనం గత అగస్టు మాసంనుంచీ పోలీసుల వశమై వున్నది.

కాంగ్రెసు జండా ఎగురవేయరాదా ?

పాట్నా, జనవరి 25:

కాంగ్రెసు త్రివర్ణపతాకాన్ని ఎగురవేయడంపై చట్టసంబంధమైన నిషేధం లేదని పాట్నానుండి వెలువడు ఒక ప్రముఖ పత్రిక ప్రకటించిన వార్తను చూచి ప్రజలు మోసపోరాదని బీహార్ ప్రభుత్వం ప్రకటించింది. 1943 ఆగస్టు 5 వ తేదీన ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్‌లో దీని విషయమై నిశదంగా ప్రజలకు తెలియజేయబడినదట.

విడుదలైన డిటినూకు హెచ్చరిక

కరాచీ, జనవరి 25:

డిటినూగా వుండిన స్థానిక గుజరాతీ పాఠశాలలో ఉపాధ్యాయుడగు త్రివేదిగారిని ఈ దినం విడిచిపెట్టారు. ప్రభుత్వ విరుద్ధచర్యలలో పాల్గొనవద్దని వెంటనే జిల్లా అధికారులు ఆయనకు హెచ్చరికను పంపినారు. జబ్బుగా వున్న తల్లిని దర్శించే నిమిత్తం త్రివేదీగారు స్వగ్రామం వెళ్లారు.

బొంబయిలో అరెస్టులు

బొంబాయి, జనవరి 26:

రాత్రి ఎప్పుడు జనం క్రిక్కిరిసి నడుస్తూవుండే రూబారీ ప్లోరాఫౌంటెన్‌లో పడిన బాంబు తర్వాత మరొకబాంబు నగరంలోని ఉత్తరభాగంలో ఒకబట్టల మిల్లు ప్రవేశద్వారం వద్ద ఎవరో బాంబు విసిరి వెళ్లారు. ఆ బాంబు ప్రేలి నలుగురు మిల్లుపనివారలకు గాయములైనవి. వారిని ఆస్పత్రిలో చేర్చారు.

ఆమావాస్యచీకటిలో మిల్లు పనివారలు సందడగోలంగా అటూఇటూ పోయుచుండగా బాంబువేసినవాడు తప్పించుకు పోయాడోయను.

ఈపర్యవ్య కొంతకాలంగా బొంబాయిలో బాంబు ప్రేలుటలు లేవు.

పాఠశాలల, మార్కెట్ల మూత

కొన్ని ప్రయివేటు విద్యాసంస్థలు, మునిసిపల్ పాఠశాలలు నేడు మూసివేయబడినవి. కొన్ని మార్కెట్లు కూడా మూతపడినవి.

బొంబాయిలో బాంబు ప్రేలుడు

బొంబాయి, జనవరి 25:—

రాత్రి 9½ గం॥లప్పుడు హార్నెబైరోడ్‌లో ఫ్లోరాఫౌంటెన్ వద్ద ఒకబాంబు ప్రేలింది. ఒక మనిషికి గాయములైనవి. అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

17 గురు మహిళల అరెస్టు

నేడు నగరంలో ప్రదర్శనములు చేసినందుకని 17 గురు మహిళలను, మరి కొందరినీ పోలీసులు అరెస్టుచేశారు. మొత్తం 37 గురు అరెస్టయినారు. మీటింగులు జరపడానికి, ఊరేగింపులు జరపడానికి వారు ప్రయత్నించిరట.

సబర్మతీలో అరెస్టు

అహ్మదాబాద్, జనవరి 25:

అ. భా. కాం. క. సభ్యుడైన గులాం రసూల్ కురేషీగారిని నేడు సబర్మతీ ఆశ్రమంలో అరెస్టుచేసి సబర్మతీ సెంట్రల్ జయిలుకు తీసుకెళ్లారు.

ఢిల్లీలో రహస్య ముద్రణాలయం చిక్కింది.

న్యూఢిల్లీ, జనవరి 25:

రాత్రి ఢిల్లీపోలీసు సి. ఐ. డి. వారు కరోల్‌బాగ్‌లో ఒక ఇల్లు సోదాచేసి రహస్య ముద్రణాలయాన్ని కనిపెట్టినారు. అందులో కరపత్రములను అచ్చువేసి పంచుతూ వుండినారనే అనుమానంపై ముగ్గురిని పోలీసులు అరెస్టుచేశారు. మరి కొన్ని ప్రదేశములను కూడ పోలీసులు సోదాచేశారు. ఊర్మిజోహ్రీపతి, సర్దారు రఘుబీరసింగ్, మరి ముగ్గురిని అరెస్టుచేశారు.

రాష్ట్రంలో స్వాతంత్ర్యదినం

చెన్నపురి, జనవరి 26:

చెన్నపట్టంలో ఇవాళ కొన్ని కళాశాలల పాఠశాలల విద్యార్థులు కొందరు తరగతులకు హాజరుగాలేరు. లా కాలేజీ, పచ్చయప్ప, లయోలా, క్రిస్టియన్ కళాశాలలు, తిరువల్లిక్కేణి హిందూ హైస్కూలు విద్యార్థులు యిందు గలరు. ఇవాళ విద్యార్థులంతా సరోజినీదేవి సందేశాన్ని పఠిస్తూ కాంగ్రెసు పతాకలు ధరించి కనిపిస్తున్నారు.

చింతలపూడిలో సోదా

రాజోలుట్రేషనుకు జెందిన సర్కిలు ఇన్‌స్పెక్టరు, సబు ఇన్‌స్పెక్టరు 11 మంది కానిస్టేబుళ్లుతో చింతలపల్లి గ్రామంలో కూర్పు గోదావరిజిల్లా జాతీయ విద్యార్థి సంఘ అగ్రనాయకుల కలదిండి వెంకటకృష్ణం రాజుగారి యిల్లు సోదాచేసి 3 వుత్తరములు, ఒక ఆటోగ్రాపు నోటుబుక్కు తీసుకు వెళ్ళిరి.

పునాదిపాడులో సోదాలు

22 వ తేదీ తెల్లవారకట్ట కంకిపాడు పోలీసు హెడ్‌కానిస్టేబిల్ కొంత నిబ్బందితో వచ్చి మద్దాలి వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ మధుసూదనరావు, ముక్కామల మధుసూదనరావుగార్ల నివాసముల సోదాచేసిరి. నిషేధకరపత్రము లేమీ దొరకలేదని తెలియుచున్నది.

పామర్రు

గడియారం సుబ్రహ్మణ్యంగారి ఇంటిని పామర్రు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌గారు సోదా చేసినారు.

జనవరి 25: స్వాతంత్ర్య దినోత్సవము జరిపెదరను అనుమానముతో బెజవాడ వారిలో కీలంరాజు సుబ్బారావుగారిని, కంచుపిల్లి పద్మనాభంగారిని పోలీసువారు ఈరోజు అరెస్టుచేసిరి.

కర్నూలులో నిషేధాజ్ఞ

మునిసిపల్ హైస్కూల్ టీచర్‌పై నోటీసు జారీ

కర్నూల్, జనవరి 26:

కర్నూలుపట్టణంలో చుట్టుపట్ల అయిదు మైళ్లలో ఎక్కడా 'స్వాతంత్ర్యము' నకు సంబంధించిన చర్యలేవీ చేయరాదని స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు ఉత్తరువు చేశాడు. సి. పుల్లారెడ్డి, కె. వి. కృష్ణమూర్తిరావ్, ఆర్. తిప్పారెడ్డి, టి. జానన్న, సోమశేఖరరావు (కమ్యూనిస్టులు) గార్లపై మునిసిపల్ హైస్కూల్ ఉపాధ్యాయుడు శ్రీ వైద్యనాథయ్యర్, తదితరులు 12 గురిమీద ఉత్తరువు నోటీసులు జారీ చేయబడినవి.

పట్టణములో అన్ని పేటలలో పోలీసులు జాతీలు చేతబట్టి బందోబస్తులో వున్నారు.

బెజవాడ, జనవరి 26:

గవర్నరుపేటలో పొగ్గుపంపు ఎగురుచుండిన కాంగ్రెసు పతాకమును నేడు పోలీసువారు తీసివేసిరి. నేడు స్వాతంత్ర్యదినం సందర్భమున 4 గురిని అరెస్టుచేసిరి.

గాంధీ నెహ్రూ సాక్ష్యాలు అక్కరలేదట

గోరఖ్‌పూర్ కేసులో మేజస్ట్రేట్ నిర్ణయం

గోరఖ్‌పూర్, జనవరి 25:—

మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా ఆజాద్, రాజగోపాలాచారి తదితరులను 600 మందిని రమ మహిమ సాక్ష్యమివ్వడానికి పిలిపించవలసిందని ముద్దాయిలు షేఖ్‌లాల్ సాహ్నానా యం. యల్. ఎ. మరికొందరు కొందరు కోర్కె విచారణ అవసరం కావలెననీ, ఒక విధాన తీర్మానం కావాలనీ యోచించి, న్యాయం జరగకుండా చేయవలెనని సంకల్పించి చేసిన పనే కాని, తదితరం కాదని గోరఖ్‌పూర్ మేజస్ట్రేట్ నేడు కోర్టులో రిమార్కు చేశాడు.

పోనీ, ఆ సాక్షులను యెందుకోసమని పిలిపించమంటారని రెండు పర్యాయాలు ముద్దాయిలను ప్రశ్నిస్తే, ఆ మాట తీరా చెప్పేస్తే తమ డిఫెన్సువాదం తెలిసిపోతుందని ముద్దాయిలు ప్రకటించి, సరియైన కారణములు తెలుపలేదు. గనుక ఆ సాక్షులను పిలిపించ నక్కరలేదని తాను అభిప్రాయపడుతున్నట్లు మేజస్ట్రేట్ ప్రకటించినాడు.

సంయుక్తరాష్ట్ర కార్మికమహాసభ

కాన్పూరు, జనవరి 25:—

సంయుక్తరాష్ట్ర కార్మిక మహాసభ బొంబాయి వాస్తవ్యురాలు మిస్ మనిబెన్ కాంగారి అధ్యక్షతను కాన్పూరులో జనవరి 30 వ తేదీని జరుగును.

క్వినైన్ దొంగనిల్వ: ఆర్గురి అరెస్టు

కలకత్తా, జనవరి 26:—

లైసెన్సులేకుండా క్వినైన్ ఉంచుకున్నందుకని నిన్న క్లయివ్ వీధిలో ఆరుగురిని పోలీసులు అరెస్టుచేశారు.

కోర్టులో దొంగతనం

ఇద్దరు పోలీసుల అరెస్టు

కర్నూలు, జనవరి 25

కర్నూలు పోలీసుకు జెందిన హుస్సేను; సాహెబు (పి. సి. 591), కాసీంసాహెబు (పి. సి. 169) అను యిరువురు పోలీసు జవానులు, కర్నూలు అడిషినల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుకోర్టులోనుండిన నూలుమూటలు మూడింటిని దొంగిలించినారనే నేరముపై అరెస్టుచేసి సబ్‌జెయిలులో నుంచియున్నారు. వీరిపై ఛార్జిషీటు త్వరలో దాఖలు చేయబడునని తెలియుచున్నది.

"జేబుదొంగ"

ముద్దాయి అరెస్టు

చీరాల, జనవరి 22:

దర్శిబాటి పాపయ్యగారి సత్రములో ఒక ప్రయాణీకుడు 19 వ తేదీ రాత్రి నిద్రించుచుండెను. అర్ధరాత్రివేళ అతని జేబులో యున్న ఛార్జను గుంజుటకు తంటాలుపడుచుండెను. ఇంతలో ప్రక్కవారికి మెలకువ వచ్చి చూచి ముద్దాయిని పట్టుకొని పోలీసువారికి ఒప్పచెప్పిరి. పోలీసువారు విచారించి ముద్దాయిని నిన్న క్రి. పో. కోడ్ 55 సెక్షనుక్రింద అరెస్టుచేసి బాపట్ల సబ్ జయిలుకు రిమాండుకై పంపిరి. ముద్దాయికి లోగడ 14 సార్లు జయిలు శిక్షలు విధింపబడెనని పోలీసువారి దస్త్రాలలో తేలినదట.

బెంగాలు కరువునిధికి విరాళము

ఈపూరి హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు షుమారు 270 రూపాయలకు విరాళములు పోగుచేసి బెంగాలు కరువునిధికి కలకత్తాకు పంపిరి.

సిద్ధాపురం ధాన్యం దొంగతనం కేసు

జామీనుపై ముద్దాయిల విడుదల

పెనుగొండ, జనవరి 22:

శిద్ధాపురం యామనిధారణ కేంద్రం ఎత్తివేసిన సందర్భంలో లెక్కలుచూడగా 325 బస్తాలు ధాన్యం కొరవడినవి. అప్పటి నంబి రెడ్డి మరి 19 మందిపై కేసుపెట్టారు. నంబి రెడ్డిగారు మరి 17 మంది రెండుమాసములుగా పరారీలో యి ఈ 8 వ తేదీన స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు ఎదుట వారంతట వారే హాజరైనారు (17 ఆంధ్రపత్రికలో కొన్ని వివరాలు ప్రకటింపబడినవి). ఇందు 17 మందిని జామీనుమీద విడుదలచేసిరిగాని నంబి రెడ్డిగారి జామీను నిరాకరింపబడినది. కాని అనంతపురం హెచ్చస్కోర్టులో నంబిరెడ్డిగారి అపీలు అంగీకరింపబడి జామీనుపై విడుదల చేయబడిరి. 19 వ ముద్దాయి హుసేన్ కూడా పోలీసులు అరెస్టుచేసిరి. అతనూ జామీనుపై విడుదల చేయబడెను. ధాన్యం కొట్టు సుబ్బా కృష్ణమూర్తి ఇంకా చిక్కలేదు. అరెస్టువారంటు జారీచేయబడింది. కేసు విచారణకు ఫిబ్రవరి 3 వ తేదీకి వాయిదా వేయబడింది.

ఐ. సి. ఎస్. వుద్యోగిపై కేసు

చెన్నపురి, జనవరి 26:—

చెంగల్పట్టు సబ్ కలెక్టరు స్వామినాథన్ ఐ. సి. ఎస్. గారు రాజమండ్రిలో ద్యూతక్రీడలో పుండగా కొన్ని మొత్తాలను దుర్వినియోగం చేశారనే కేసును విచారించటానికి కు॥ గో॥ జిల్లా కలెక్టరు, జిల్లా మేజస్ట్రేటు అయిన టి. ఎస్. రాజమయ్య గారు ప్రత్యేక మేజస్ట్రేటుగా నియమించబడినారు. రాజమండ్రిలోనే విచారణ జరుగుతుంది.

స్వామినాథన్ గారికి జామీను నిరాకరణ

మా కాకినాడ విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

టి. ఎస్. స్వామినాథన్ గారిని నిన్న కాకినాడ తీసుకువచ్చి తూ॥ గో॥ జిల్లా మేజస్ట్రేటు యెదుట హాజరుపరచారు. జామీనుకోసం దాఖలు చేసిన దరఖాస్తును జిల్లా మేజస్ట్రేటు నిరాకరించారు. ఫిబ్రవరి 7 వ తేదీ దాకా స్థానిక సబ్-జెయిల్‌లో కట్టడిలో వుంచటానికి వుత్తర్వులు గావించారు.

స్వామినాథన్‌గారు రాజమండ్రి సబ్ కలెక్టరుగనుండి సమస్తా కె. అచ్యుతరామయ్యగారితో కుట్రచేసి, కోర్టులోవుంచిన మొత్తాలను దుర్వినియోగం చేశారని ఆరోపణ అయియున్నది. ప్రభుత్వం ప్రత్యేకోద్యోగులచే కేసును ఆ చూసిని తీయించిన మీదట ప్రాసెక్యూషనుకు అనుమతినిచ్చారు. వీరిని స్పెషల్‌కోర్టువారు విచారిస్తారు.

శ్రీ యస్. సూర్యప్రకాశంగారి విడుదల

అడ్వొకేటు సుసర్ల సూర్యప్రకాశంగారిని అనారోగ్యకారణాలవల్ల బేషరతుగా మద్రాసుప్రభుత్వంవారు విడుదల చేశారు. వారు నిన్న కర్ణూరు జెయిలునుంచి విడుదలై ఇవాళ మద్రాసు చేరారు.

ఆహారధాన్యాలకంట్రోల్ ఉత్తరువు జవదాటితే

1000 రూపాయలకు మించి జరిమానా విధింపుకావచ్చు!

న్యూఢిల్లీ, జనవరి 25:—

ఆహారధాన్యాలకంట్రోలు ఉత్తరువులను అతిక్రమించిన వారికి 1000 రూపాయలకు మించి ఇకమీద ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు జరిమానా విధింపవచ్చును. ఇండియారక్షణ చట్టం కొత్త నిబంధన 120-బి ప్రకారం, రాష్ట్రీయ ప్రభుత్వం అందుకోసం ప్రత్యేకంగానియోగించిన ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు; లేక ఫస్టుక్లాసు మేజస్ట్రేటు ఆహారధాన్యాల కంట్రోలు ఉత్తరువులను (81 వ నిబంధన క్రింద చేయబడినవి.) అతిక్రమించి దొంగనిల్వ తదితరమైన పనులు చేసినవారికి 1000 రూపాయలకు మించి జరిమానా విధించే అధికారం సంక్రమించింది.

వస్త్రముల కంట్రోలు

కలకత్తా, జనవరి 25:—

ఇండియా ప్రభుత్వంవారి వస్త్రాల కంట్రోలు విధానంవలన బెంగాలు రాష్ట్రానికి మాత్రం సాలీనా రూ 24 కోట్లు లాభం కలిగిందని ఎస్. సి. రాయిగారు, సెక్రటైయిటు కంట్రోలు సలహా సంఘాధ్యక్షులు కోటరీక్లబులో ఉపన్యసించుచు తెలిపిరి. యుద్ధానికిపూర్వం ఇండియాలో మనిషి ఒక్కంటికి 16 చ॥ గజాల వస్త్రం వాడుకూ వుంటే, యిపుడు 12 చ॥ గ లభించుచున్నదని.

పరిశ్రమ లధికమవతాయను భయం

బెజవాడలో రామనాథనుగారి ఉపన్యాసం

బెజవాడ, జనవరి 26:—

అదివరకు కాంగ్రెసు మంత్రిగనుండిన ఎస్. రామనాథనుగారి గౌరవార్థం నిన్న సాయంకాలం జరిగినసభలో వారుపన్యసించుచు దేశంలో యువకులంతా పరిశ్రమల నభివృద్ధిచేయుటకు చురుకుగ పనిచేయాలిగాని, జాతీయ ప్రభుత్వంవచ్చేవరకుగాని, ప్రస్తుత ప్రభుత్వం సహాయంచేయువరకుగాని ఊరుకోరాదని. గృహపరిశ్రమలు, పెద్ద పరిశ్రమలకు ప్రత్యేక విభాగము లుండవలెననియు, లేనన్న పడుమటి దేశాలలోవలె పరిశ్రమలెక్కువై మనదేశం గూడ బాధపడవలసి వచ్చునని. యంత్రాన్ని మనం వశం చేసుకోవాలిగాని, దానికి వశం కాకూడదని.

సి. వి. రెడ్డిగారు, ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షులు



ఐటియాల్ గాయాలు విష సంబంధం కాకుండా ఉండడానికీ, తెగిన గాయాలకూ, దోకుకు పోయిన గాయాలకూ, నలుగుడు దెబ్బలకూ, కాలిన పుండ్లకూ చాలా మంచిది. నోరు కడుక్కోడానికీ పుక్కిలింత పట్టడానికీ అనుకూలంగా వుంటుంది.

వాస్తవంలో "ఐటియాల్" ప్రతియింట్లో తప్పక ఉండవలసిన మందు.

ITL

ఐటియాల్ క్రిమి నివారణి - ఉత్తమ -

సెల్లింగ్ ఏజెంట్లు: బెస్ట్ అండ్ కంపెనీ లిమిటెడ్

IMK 3

వేక్షకులు జేగీయమానంగా పొగడుతున్నారు.
ఆంధ్రదేశములో క్రిక్కిరిసిన జనసమూహము మాచి ఆనందించుచున్నారు.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విపులీకరించునది. సరస్వతీ గ్రంథమందలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు చేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



సుభమైన నున్నని క్షౌరము

సేఫ్టీ రేజరులోని ఆ సన్నని ఉక్కు ముక్కతో క్షౌరం త్వరగాను, సులభంగాను చేసుకోవచ్చును. ఉద్యోగంలో వున్నవారికి, త్వరగా క్షౌరం చేసుకొని వైనుగు ఆఫీసుకు వెళ్లేందుకు సహాయపడుతుంది.

ఉక్కు, మన జీవితం ఒడుదుడుకులు లేకుండా నెమ్మదిగా సాగి పోయేటట్లు చేస్తుంది.

TATA and SCOB

తాతా అండ్ స్కాబ్,

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ అండ్ ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్‌వారిచే ప్రకటింపబడినది.

No. T. N 3290

'రాష్ట్రవార్తలు'

(మా విలేఖరుల సౌజన్యం)

సత్తెనపల్లి

జనవరి 22: ఈనెల 19, 21 తేదీలలో పెదకూరపాడు మార్కెట్టుగ్రామములలో గుంటూరుజిల్లా బోర్డువారిచే ప్రదర్శనములజరిపి, బుర్రకథ చెప్పిరి.

నెల్లూరు

జనవరి 22: తంజావూరు జిల్లాలో డిటెన్యూగా వుండి "నక్షపోటు"వల్ల బాధపడుచుండగా జీవనతుగా విడుదలైన శ్రీ సుత్తరాజు గోపాలరావుగారు తమస్వగ్రామమగు నెల్లూరుకు వచ్చిరి. వారి చేతోస్థితి కొంచెం సెమ్మదిగా యున్నది.

గుంతకల్లు

జనవరి 22:—ఇచట కిరసనాయిలుకు ఇబ్బందిగా వుండుటచే చాలామంది దీపము లేక ఇంట్లలో అవస్థపడుచూ వున్నారు. బియ్యము మొదలగు ఆహారధాన్యపు స్థితులున్న గుడ్డల నరలున్న ప్రజలను కలవరపెట్టుచున్నవి.

ఒంగోలు

జనవరి 20:—శ్రీ త్యాగరాజ ఆరాధన మహోత్సవములు ఒంగోలులో యీనెల 16, 17 తేదీలలో కీర్తిశేషులైన సంగీతవిద్వాన్ శ్రీ బందా కోటయ్యగారిచే స్థాపింపబడిన శ్రీ త్యాగరాజ మందిరమున జరుపబడినవి. కార్యక్రమము సంగీతభజన హరికథా కాలక్షేపములతో పూర్తియైనది.

నిడుబ్రోలు

జనవరి 20:—నిడుబ్రోలులో జాగర్లమూడి అప్పయ్యగారిచే లేల్యచికిత్సాలయము స్థాపించబడెను. చెణుకులు, జేములు విరిగిన వాటికి కట్టులు కట్టుట అన్నివిధమైన దెబ్బలకు ప్రతివారికి ఉచితముగా చికిత్స చేయుచున్నారు. పలు తావులనుంచి వచ్చి ఉచిత చికిత్సపొంది వారి ఉదారగుణమునకు ప్రజాసేవకు ఆదరణ చూపి చెప్పుచున్నారు.

చీరాల

జనవరి 16: సంక్రాంతి సందర్భాన చీరాల గోపూజా సంఘంవారి యాజమాన్యమున గోపూజ జరిగింది. సింగరాయకొండ పత్రికా సంపాదకులు కోటంరాజు పున్నయ్యగారి అధ్యక్షతలను జరిగిన బహిరంగసభలో రామనాథం పేరయ్యగారి గోవు ఉత్తమజాతికి చెందినదని నిర్ణయింపబడి వారికి రజతఘంట బహుమాన మివ్వబడినది.

అనంతపురం

జనవరి 19:—రాయలసీమ కళాశాల ఆంధ్ర సారస్వత సంఘమువారు మొన్న సాయంకాలం సాహిత్యోత్సవము జరిపిరి. ప్రొద్దుటూరు వాసులు శ్రీ ఘడియారం వెంకటశేషశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. నవ్యసాహిత్య లక్షణమును గురించి నెల్లూరు నుండి వచ్చిన జమ్మలమడక మాధవ రామశర్మగారును, రాయలసీమ ఆధునిక కవులు అను విషయముపై శ్రీ విద్యాత్రివాసుదేవశాస్త్రిగారును ఉపన్యసించిరి.

రేపల్లె

జనవరి 22: రేపల్లె తాలూకా గాయక సంఘ యాజమాన్యమున తేదీ 15-1-44 దీ నుండి 21 వ తేదీ వరకు శ్రీయుత లింగభట్ల రామమోహనరావుగారి సభ్యసత్రములో శ్రీత్యాగరాజచరిత్రమును మేళతాళములతో పూర్తిచేయించినారు.

23 వ తేదీన గాయకసభ జరుపబడినది. శ్రీ పరుచూరి నాగభూషణంగారు, ప్రస్తుత గాయకులు కీర్తనలు పాడుచున్నప్పుడు అంతు భక్తిరసమును వదిలి కేవలము సంగీతము కొరకు పాడుచున్నారు. భక్తినే ప్రధానముగా తీసికొని వారు ఆలపించుచూ ప్రజలను అనుభవించ చేయవలసినదిగా గాయకులను ప్రార్థించారు.

విశ్వనాథపల్లి

జనవరి 17: ఏలూరు తిరితాలూకా గ్రంథాలయ మహోత్సవ జేవరకొండ సత్యనారాయణగారి అధ్యక్షతను నిన్న ఇక్కడ జరిగింది. విజ్ఞశ్రోతల సత్యనారాయణగారు అతిథుల నాహ్వానించినపిదప లేకుమళ్ల రామచంద్రరావుగారు సభా ప్రారంభోత్సవమును జరిపిరి. పాఠశాలలకూ, గ్రంథాలయాలకూ పరస్పర సంబంధం ఉండాలనీ, విద్యార్థులు వారానికో గంట ఈ గ్రంథాలయాలలో గడపాలనీ, గ్రంథాలయాలను మరల కోలుకొనేటట్లు స్త్రీలకు ప్రత్యేకించి పిల్లలకు మరింత ఆకర్షణీయంగా నూలించినారు. పోటీలలో బహుమతి పొందుగలవారు గ్రంథాలయోద్యమానికి ప్రత్యేకించాలనీ, గ్రంథాలయ లిబర్టీమన్ పీఠము బక్కపూపాయిగా నిర్ణయించాలనీ సభవారు తీర్మానించారు.

ఇదివరకే బాలవసంతనీ గ్రంథాలయ బాల్కోత్సవము గొల్లపూడి వేంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది. మామిడి రామచంద్రరావుగారు ఆ సందర్భంలో గ్రంథాలయ నిర్వహణం గురించి ఉపన్యసించారు.

తుని

జనవరి 22:—ఈనెల నే 16, 17 తేదీలలో శ్రీ కొణాం యోగిట్టు రాజా బహదూరు వారు, ఉచ్చిరాయణ సంప్రదాయ పండుగల సందర్భమున సుమారు 2000 గుడ్డివాండ్రు, సంతివాండ్రు మొదలగు నిరుపేదలకు సమృద్ధిగా అన్నదానమున్ను, 250 మందికి వస్త్రదానమున్ను విశేష దౌర్యముగా గావించిరి. ఈ పుణ్యకార్యము శ్రీ లేటు రాజావారు, లేటు పద్మావతమ్మ జగపతి రాణీవారి కాలమునుండి, అవ్యాహతముగా జరుగుచున్నది.

మదనపల్లి

జనవరి 22: "గ్రంథాలయాలు పఠనమందిరాలు ప్రజలలో విజ్ఞానమును పెంపజల్లి విద్యావ్యాప్తిచేయుటకు మిక్కిలి తోడ్పడును" అని మదనపల్లి సబ్‌కలెక్టరు శ్రీ కె. వెంకట రామన్ ఐ. సి. యస్., గారు మదనపల్లి కో ఆపరేటివ్ బ్యాంకులో ఉచిత పఠనమందిరమును, గ్రంథాలయమును తెరచిన సందర్భమున చెప్పిరి. బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ సి. రామారెడ్డిగారు కలెక్టరుగారిని ఆహ్వానించిరి. గ్రంథాలయమున్ను పఠనమందిరమున్ను అభివృద్ధియగుటకు తనచేత నైన సహాయమును చేయుదునని కూడ కలెక్టరుగారు చెప్పిరి.

బెజవాడ

జనవరి 24: బెజవాడలో ఆయుర్వేదమందు గొప్పప్రవీణులున్నూ, రామమోహన ఆయుర్వేద కళాశాలకు పదిసంవత్సరములు ప్రిన్సిపాలుగా పనిచేసి ఇప్పుడు ఆయుర్వేద గ్రంథములు పరిశీలించియు నవీనపద్ధతులకు అనుగుణముగా పన్నెండు గ్రంథములు వ్రాసి నటువంటి శ్రీమాన్ కవిరాజ ప్రతివాది భయంకరం కృష్ణమాచార్యులవారికి ఆంధ్రదేశములో వివిధప్రాంతములవారు కలసి శ్రీవారి షష్టిపూర్తి మహోత్సవము జరిపి ఆసమయమందు ఈ పన్నెండు గ్రంథములు వారికి కానుకగా సమర్పించి సన్మానించగలందులకు ప్రయత్నములు జరుగుచున్నవి.

భీమవరం

జనవరి 18:-మొన్న సంక్రాంతిరోజున, భీమవరం పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ బి. పిరాస్వామినాయుడుగారు కొంతమంది పోలీసు సిబ్బందితో సహా కోపల్లె, గ్రామము జెల్లి, అనేకగ్రామముల తాలూకు కోడిపందెపు ఆటగాండ్రను అరెస్టుచేసిరి. ఈ సందర్భములో దాదాపు 88 మందిమీద భీమవరం సబ్ మేజస్ట్రీటుగారి కోర్టులో కేసు దాఖలుచేసినారు. సబ్ మేజస్ట్రేటు శ్రీ. వి. వెంకయ్యనాయుడుగారు మూడు రూపాయలు మొదలుకొని, పదిరూపాయిల వరకూ జరిమానాలు విధించినారు. జరిమానా మొత్తం రు 460/-లు తక్షణం చెల్లించబడినది.

పూనాసపేట

జనవరి 22: ఇచ్చట జొన్నపైరు కోతకాలపు ప్రారంభమున రూపాయకు 9-10 శేర్లవంతున జొన్నలు, గడ్డలు, రాసులు విక్రయింపబడినవి. కాని కోతలు ప్రారంభమైకాని యితరతాలూకాలవారు వానిని విరివిగా కొనుటచే కొద్దిరోజులలోనే రూపాయకు 6 శేర్లవరకు చొప్పున ప్రతి వంతరోజు వసనకేధ్యాయు చిక్రియమునకు విరివిగా వచ్చి అందరికిని సుఖాయాసముగా లభించుచుండెను. గత వంతరోజున స్థానిక తాలూకా సహకారి దారుగారు వానిని రూపాయకు 8 శేర్లవంతున విక్రయించవలయునని వుద్దరువుల వేసినటచే ఈనాటి వంతకు జొన్నలు బాగుగా రాలేదు. ప్రజలకు జొన్నలు దొరకుట మిగుల దుర్లభముగా నున్నది. ఈ తూరి ఈ ప్రాంతమున పండినజొన్న పంట గత 20-25 సంవత్సరములలో ఎప్పుడును పండలేదని రైతులు అనుచున్నారు. అయినను జొన్నలు దొరకుట లేదు.

నర్సాపురం

జనవరి 23: నర్సాపురం క్లబ్బువార్షికోత్సవం నిన్నసాయంకాలము శ్రీ పి. యం. నాయక్, బి. సి. యస్. గారి అధ్యక్షతను జరిగెను.

అధ్యక్షులు, పోటీపందెములలో గెలుపొందిన సభ్యులకు బహుమతు లందించిరి. సభానంతరమున "ఎప్పుడూ యింతే" ప్రహసనము క్లబ్బుసభ్యులచే ప్రదర్శింపబడెను.

నూతనసంవత్సరానికి పి. యం. నాయక్ అధ్యక్షులు, పొన్నపల్లి సుబ్రహ్మణ్యం, ఉంగరాల నరసింగరావు కార్యదర్శులుగా ఎన్నుకోబడినారు.

హరిజనసేవక సంఘసమావేశం

పశ్చిమ గోదావరిజిల్లా హరిజన సేవక సంఘ సమావేశము నిన్న మధ్యాహ్నం 1 గంటకు జిల్లా హరిజన సేవక సంఘ అధ్యక్షులు శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడు బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతను జరిగెను.

జిల్లాలో నడుపబడుచున్న 4 హరిజన వసతి గృహములయొక్క ఆదాయవ్యయములు డిసెంబరువరకు అమోదింపబడెను. హరిజనసేవక సంఘమునకున్న 4000 రూపాయల అప్పును తీర్చివేయుటకుగాను తాలూకాలవారీగా డబ్బునసూలు చేయుటకు ఉపసంఘములను ఏర్పాటు గావించిరి.

క్షామనివారణ

ప్రాజెక్టులద్వారానే సాధించగలదు

ధర్మవరం, జనవరి 23:

"ప్రభుత్వంవారు లేదు ప్రస్తుత విధానానికి స్వస్తిచెప్పి పెన్నార్ - కుముద్వతీ, పెరుంటి-భానుకోట ప్రాజెక్టుల నిర్మాణానికి వెంటనే పూనుకోవాలి. ఇందువల్ల రాయన్న మాసాల్లో పనిలేక పస్తుండే కార్మిక వర్గాలకు చేతినిండ పనిలభించుతుంది." అని రాయలసీమ క్షామప్రాంతాల్లో సంచారం చేసి పరిస్థితులగ్రహించిన శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఒక ప్రకటన చేస్తున్నారు. ముఖ్యంగా ధర్మవరం తాలూకాలో పరిస్థితి ఏమీ చక్కబడలేదని తిరిగి రిలీఫు కేంద్రాలు స్థాపించబడతవని తక్కుడ అనుకుంటూ వున్నారనీ గ్రామిక వర్గంస్థితి నానాటికీ తీసికట్టుగా వుందనీ, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రిలీఫువర్కును స్థాపించి తీరవలసి వుంటుందనీ పంతులుగారు హెచ్చరించుకూ వున్నారు. తిరిగి ఈ రాళ్లు పగలగొట్టించే పనులను ప్రారంభించుటకంటే ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంటే మంచిదని సూచించుకూ వున్నారు.

బెంగాలుకు తోడ్పడండి

నేడు బెంగాలురాష్ట్రవిద్యార్థి ఫెడరేషనుచే నడుపబడుచున్న 6 ఉచిత భోజనశాలలకు తగిన ఆర్థికసాయమును యితర రాష్ట్రములనుండి పంపుటకు అఖిలభారత విద్యార్థి ఫెడరేషను 4 రకముల బెంగాలు క్షామదృశ్యాలను కార్టూనెజులో ప్రకటించింది. ప్రతికార్డుమొక్కధర 2 అణాలుగా నిర్ణయింపబడినది. ప్రతికార్డును అమ్మగా వచ్చిన రెండు అణాల మొత్తంలో రూ 0-1-6 బెంగాలురాష్ట్రవిద్యార్థి ఫెడరేషను క్షామనివారణనిధికి, మిగిలిన రూ 0-9-6 లు కార్డుఖరీదు; అచ్చుఖర్చులుగింద అఖిలభారతవిద్యార్థి ఫెడరేషనుకు జేరును. నేడు రంగపూరుజిల్లాలో బెంగాలురాష్ట్రవిద్యార్థి ఫెడరేషను నడుపుచున్న ఉచిత భోజనశాలలు ఆంధ్రరాష్ట్రప్రజల సాయమునే నడుపబడుచున్నవి. ఆంధ్రప్రజలు ప్రత్యేకంగా ఆంధ్రవిద్యార్థులు పైకార్డులను కొనుటద్వారా, బెంగాలు క్షామనివారణ నిధికి ఉదారంగా సాయపడ ప్రార్థించుచున్నాను.

యస్. వి. నరసయ్య,

ఆంధ్రవిద్యార్థుల బెంగాల్ పర్యటన నాయకుడు.

ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యప్రచారక మహాజనసభ

ఆంధ్రరాష్ట్ర ఆరోగ్యప్రచారక మహాజనసభ ప్రధానకార్యదర్శి డా॥ పి. కృష్ణమూర్తి ఇట్లు వ్రాయుచున్నారు:—

కలెవరం గ్రామములో తెనాలి పట్టణములో మసూచివ్యాధి ప్రబలముగా యుండెను. ఆరోగ్యశాఖవారు కొంతవరకు వ్యాధినిరాకరుండా చేయుటకు ప్రయత్నములు చేయుచున్నారు. కాని వారు చేయు ప్రయత్నములు చాలుటలేదు. కనుక జిల్లా ఆరోగ్యశాఖాధికారిగారు తగు శ్రద్ధవహించి వ్యాధిని అరికట్టుటకు యింకనూ యెక్కుడ ప్రయత్నములు చేసి ప్రజ ఆరోగ్యమున కాపాడవలయునని హెచ్చరించుచున్నాను.

రాజమహేంద్రవరము

జనవరి 20:—మహర్షి దేవేంద్రనాథ్ టాగూర్ గారి స్మారకసభ 19 వ తేదీ సాయంకాలము, పీఠేశలింగం హైస్కూలులో శ్రీ ఆసరాతి చలమయ్యగారి అధ్యక్షతక్రింద జరిగెను.

శ్రీయుతులగు తెలికిచర్ల సూర్యప్రకాశం, జనమంచి కామేశ్వరరావుగార్లు మహర్షి జీవితమును గురించియు, ఉపదేశములనుగురించియు మాట్లాడిరి.

స్థానిక రామకృష్ణానే వాసమితి వారి యాజమాన్యమున శ్రీ వివేకానంద స్వాములవారి జయంతి జనవరి 17 వ తేదీ సాయంకాలము జయప్రదముగా జరుపబడెను. శ్రీ శ్రీధరానంద స్వాములవారు వివేకానందుని జీవితమును గురించియు, వారు హిందూ ధర్మమునకును లోకమునకును చేసిన సేవను గురించియు మాట్లాడిరి.

పెనుకొండ డివిజన్‌లో పంటల పరిస్థితులు

పెనుకొండ, జనవరి 22:

బుక్కపట్టణము చెలువు క్రింద మెట్ట మెదటు నాటబడిన పరిపైరు అనేకవిధములను పురుగులు పట్టుటచే పంట తృప్తికరముగా లేదు. ఇటీవల, నాటబడిన పరిపైరు యిప్పటివరకునీళ్లుదాలేక బాగుగాయున్నది వ్యవసాయ డిమాన్స్ట్రేటర్, పరిపంటకు ఎలాంటి చీడా పట్టకుండుటకై తగు చర్యలైకొనుచున్నారు. రైతులు యీ పంటమీద ఎక్కువ ఆశపడియున్నారు.

ఈకిరిజన్‌లో మెట్టపైరులకుకూడా, చీడ పురుగులు పట్టుటచే పంట ఏమాత్రము తృప్తికరముగా లేదని తెలియుచున్నది.

గత రెండుసంవత్సరములకంటె యీ సంవత్సరము వ్యవసాయశాఖా డిమాన్స్ట్రేటర్ తీవ్రకృషివలన 'సర్కారు' చెఱకు చాల బాగుగా పండినది. (స్వ. వి.)

పెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను, మద్రాసు

దిగువవస్తువులు 1944-45 సం॥నకు

సరఫరా చేయుటకు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే రిప్పన్ బిల్డింగ్సులో వారి ఆఫీసునందు 1944 ఫిబ్రవరి 2 వ తేదీ మ॥ 3 గం॥లవరకు సీలుకవర్లలో పెండర్లు తీసికొనబడును.

(1) శిశురక్షణ కేంద్రములు, లయింగ్-యిన్-హాస్పిటల్, అంటువ్యాధుల ఆస్పత్రి, తండియాపేట, అశక్తులు వ్యాధిగ్రస్థులయిన నిచ్చగాండ్ర ప్రత్యేక గృహము, కృష్ణంపేట, బీదలగృహము, జూలకు పాలు సరఫరా చేయుట.

(2) తండియాపేట అంటువ్యాధుల ఆస్పత్రికి ఆహారపదార్థములు.

(3) రాయపురములో, రాజాసర్ రామస్వామిమొదలియార్ లయింగ్-యిన్-ఆస్పత్రికి ఆహారపదార్థములు.

(4) రాయపురములో బీదలగృహమునకు ఆహారపదార్థములు.

(5) జూలాజికల్ గార్డెన్సులో, జంతువులకు పక్షులకు మేత.

(6) ఆస్పత్రులు, శిశురక్షణకేంద్రములు నైద్యశాలలు మున్నగువాటికి ఆహారేతర వస్తువులు.

(7) అంటువ్యాధులను పోగొట్టుమందులు.

(8) షూమారు

(ఎ) 60,00,000 పౌనులు పరిశుభ్రమైన యెండుపరిగడ్డి.

(బి) 3,30,000 పౌనుల పరిశుభ్రమైన ఉలవలు.

(సి) 5,00,000 పౌనుల వేరుశెనగనూనె చెక్క.

(డి) 6,50,000 పౌనుల పచ్చిబియ్యపు తవుడు.

(యి) 16,00,000 పౌనుల చేనిలో కోసిన పచ్చిగడ్డి.

ఇవి, సిటీలో జంతువధశాలలలోని యెద్దులను మేపుటకు కావలెను.

పెండరుఫారములు ఫారము 1 కి రు 1/- వంతున చెల్లించి మద్రాసు కార్పొరేషన్ హెల్తు ఆఫీసరుగారి వద్దనుండి తీసికొనవచ్చును. పెండరుఫారములో తెలిపిన డిపాటుమొత్తము కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు రశీదును పెండరుతో జతపరచి పంపవలెను. అయిటములు 8 (బి) (సి) (డి) లకు సీలుచేసిన టెట్లని సీసాలలో మాదిరీలు పంపవలెను.

మరియు (1) జంతువులశాలలకు షూమారు 30,000 పౌనుల సాదాఉప్పు (2) ఆరుడిపోలలోని యెద్దులకు లాడాములు కొట్టుటకు, పెండర్లుగూడ కోరబడుచున్నవి. ఈ రెండు అయిటములకు ప్రత్యేకముగా పెండరుఫారములు లేవు. పెండరుదారులు తమ రేట్లను ఉత్తరములు ఫారములలో తెలియపరచి సీల్డు కవర్లలో పెట్టి యివ్వవచ్చును. 1 వ అయిటంవిషయములో కార్పొరేషన్ ట్రెజరీలో రు 50/-లు డిపాటు చెల్లించి సదరు రశీదును పెండరుతో జతపరచి పంపవలెను. యెద్దుకు లాడములు కొట్టువిషయములో పెండరుదారులు తమ రేట్లను ఒక్కొక్క యెద్దుకు లాడము కొట్టుటకు తెలియపరచుచు, ప్రతి డిపాటు కార్పొరేషన్ ట్రెజరీలో రు 15/-లు డిపాటుకట్టి సదరు రశీదును జతపర్చవలెను.

గెలుపొందిన పెండరుదారులు సదరు హోమ్రిందు కంట్రాక్టులిచ్చు మొత్తములో 1/10 వంతు కార్పొరేషనులో చెల్లించి కంట్రాక్టు సక్రమముగా నిర్వర్తించుటకు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

రిప్పన్ బిల్డింగ్సు
21-1-44

ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

సి ప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన నురుగు, సుగంధము, ఇదులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును అతి కోమలముగా నుంచును. సుకుమారమైన చర్మమునకు గూడ వాడనిచేయదు.

BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఎజెంట్లు: ఎస్ జేఆయ్ గౌండర్ & కో.
41, బదన్ కీడి, మద్రాసు.

లకోటా ప్రశ్నలు

గ ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన జేకిమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్లకవరుసహా పంపుటకు రు 1/12/- సం॥ర ఫలితం నెలవారీ రు 2.

పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

మీ వెంట్రుకలను కాపాడుకొనే సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కళ్లకనులు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

ఒటో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అతి మనోహరమైన అత్తరు - అసాధారణమైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు.

3 ఔం॥ సీసా రూ. 1/8/- డ్రాం సీసా రూ. 0-14-0

పోస్ట్ యేజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 3. No. A

పొగాకు

(క్యూరోమీటరు కొత్తరకం)

ప్రశస్తమైన అమెరికా దేశపు పొగాకు

సీజనుకు మాత్రమే ప్రత్యేకధరలు. 3/12

బి. ఎస్. ఎఫ్. మార్టు,

113, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

బిడ్డ ఆరోగ్యం

తల్లి ఆరోగ్యంపైన ఆధారపడివుంటుంది..

తన బిడ్డను పోషించి పెంచవలసినది, బిడ్డకు బలము, చైతన్యము కలిగించవలసినది తల్లి గనుక, బిడ్డ ఆరోగ్యం తల్లి ఆరోగ్యంపైన ఆధారపడివుంటుంది. శాంతిఅశోకను ఇచ్చి తల్లిఆరోగ్యాన్ని కాపాడండి. శాంతి అశోక ఆరోగ్య పోషకవస్తువులుగలఉత్తమరసాయనం. ఇందుకు తోడు, దీనిలో స్త్రీల ఆరోగ్యాన్ని సమూలంగా నాశనంచేసే స్త్రీవ్యాధులకు ఉత్తమ ఔషధమని పూర్వంనుంచి ప్రసిద్ధికెక్కిన ఓషధి 'అశోక' చేరివున్నది.

శాంతిఅశోక

ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి కుటీరం

తణుకు - పశ్చిమ గోదావరి జిల్లా.

సోల్ ఏజెంట్లు:- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్, తణుకు.

S'AK-9-TG

గనో కెమికల్

అనిమి పెగలకు

మందుల స్టోర్సులలో

కాత్రిన్

తగ్గదు అనోమునాలేదని

ఔషధములు, తలనూనెలు, స్నో వగైరాలకు

'పోవా' గాజు సీసాలు

శ్రేయస్కరమైనవి

వాడిరి చూచెనచో యెటువంటి యితర సీసాలనూడ నస్సయిచేయబడును. మరియు గాజుబిళ్లలు, చిమ్నీలు, గాజుజాడీలు, అన్ని సైజుల బిరడాలు దొరకును.

ది జనరల్ యేజన్సీస్,

61, నిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు సిటీ.

శతమూలికారిష్టము.

లోహభ్రకసింధూరము

సమస్తసుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును. ఆంధ్రదేశమంతట మా బ్రాంచీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావైద్యశాల, తాళ్లచెరువు, తూర్పుగోదావరి.

శ్రీశైలక్షేత్రం - మహాశివరాత్రి పుత్సవం

22-2-44

ఈ సంవత్సరము కర్నూలధ్యక్షతచే శ్రీశైలక్షేత్రమందును, మార్గమధ్యమున పెద్ద చెరువు, శిఖరేశ్వరములవద్దు, నీరు, మాలినంతకలదు.

మార్గమధ్యమున చలివేంద్రము పెట్టు ఏర్పాట్లు చేయబడును.

ఆహారపదార్థములు అమ్ముటకై సహకారసంఘమువారు తగిన యేర్పాట్లుచేసెదరు.

త్రోవలో బంకిబోదుగలు, కూలీలు అత్యధికముగ నుందును.

యాత్రికులు దినుటకు తన పెట్లు నిర్మింపబడును. ముందుగా తెల్పినచో గదులు ప్రత్యేకించి యుంచబడును.

కోనెలకుంట్ల, 24-1-1944.

పాన్యం రామయ్య, శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు.

నాణ్యమైన సన్ననూలూ అల్లికదారములు.



గుణమునకూ, నమ్మకమునకూ అరశతాబ్దముపైబడి అఖిలభారత ఖ్యాతిపొందియున్న "ఖటావ్" నూలులు, దారములు మీకు పూచీగా తృప్తి నివ్వగలవు.

నూలు: సింగిల్ కౌంట్సు 60 నుండి 150వరకు బూడిదరంగువి, తెలుపు చేసినవి. డబుల్ కౌంట్సు 2/140 వరకు బూడిదరంగువి, తెలుపు చేసినవి, మెర్సిరైజ్ చేసినవి.

అల్లికదారములు 4 మొదలు 6 పేటల దారములు. బూడిదరంగువి. తెలుపు చేసినవి. రంగు వేయబడినవి. మెర్సిరైజ్ చేసినవి.

మిటాక్

నాణ్యమునకు పెట్టినదిపేరు

ది ఖటావ్ మెకన్జి స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి 8.

KM 14

బహిష్టు నిలిచిపోయి సంతాపపడుచున్న స్త్రీ **"ఆక్టిమన్"** బిళ్లలు వాడవలెను.

ఆక్టిమన్ నిరపాయకరమైనది. గుణమిచ్చును. ఏ కారణమువల్ల నిలిచిపోయిన బహిష్టు అయినను, 24 గంటలలో చక్కబడును. గత 30 యేండ్ల నుండి డాక్టర్లు వాడుచున్నారు.

నోటు:—ఈ బిళ్లలు గర్భిణీ స్త్రీలకు వాడగూడదు. ఇతరులకు ఒకసీసా చాలును (ఇంగ్లండులో తయారైనది)

ఖరీదు పూర్తి మోతాదు రు. 7-8, సగం మోతాదు రు. 4-8, వీ. పి. చార్జీ వేరు.

అన్నిరకాల కెమికల్ అండ్ మెకానికల్ కాంట్రాసెప్టివులు దొరకును.

స్త్రీల గర్భనిరోధానికి ఆక్సిలెట్ గర్భనిరోధి జెల్లి (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 3-8

బయోఫోం గర్భనిరోధి చూర్ణం (ఇంగ్లండులో తయారైనది) 1-కి రు. 2-0

పోస్టేజి వేరు.

పురుషులకు రబ్బరు సాధనములు

జెరో టెక్సు స్మెంచి లెటర్సు (మేలురకము) డజన్	రు. 3-8	పోస్టేజి వేరు
జెరో టెక్సు స్మెంచి లెటర్సు డజన్	రు. 2-8	పరా:—రు. 1/- లోపు
తిక్ వాషబుల్ పొరగన్సు ,,	రు. 7-8	ఆర్డర్లకు పోస్టల్ ఆర్డరు
లే టెక్సు అమెరికన్ టిప్సు (మేలురకం వల్సన్ మోల్డు)	రు. 7-8	గాని అ॥ 1½ స్టాంపులు గాని పంపుడు.

జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

VERONA TRADING CO., Davar House, Opp., Kitab Mahal 199, Hornby Road, BOMBAY I.

స్టాకులు దొరకుచోటు: బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ.

శ్రీ త్యాగరాజ భక్తసభ రజతోత్సవం

గాయకసార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారు అధ్యక్షత వహించుట

ఏలూరు, జనవరి 22:

25 సంవత్సరముల క్రిందట ఈయూరు సెలకొల్పబడిన శ్రీ త్యాగరాజ భక్తసభ యొక్క రజతోత్సవము 20-1-44 వ తేదీన సుప్రసిద్ధులు, ఉత్తమగాయకులు నగు బ్రహ్మశ్రీ గాయకసార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి యధ్యక్షతన అత్యంత జయప్రదముగ గొనసాగినది. ఆనాడు ఉదయం 11 గంటల నుండి శ్రీ త్యాగరాజస్వామి చిత్రపటముతో సభాధ్యక్షులను 25 జతల యెడ్లను గట్టిన బండిమీద నధిరోహింపజేసి మంగళ తూర్యనినాదములతో నూరేగింపు గావించి సాయంకాలము 3 గంటలకు సభాభవనమునకు గొనిరాబడిన తర్వాత రజతోత్సవసభ ప్రారంభమయ్యెను. ప్రథమమున నందుల శ్రీరామమూర్తి, గోనె శ్రీరామమూర్తిశాస్త్రిగార్ల దైవప్రార్థనము గావింపబడినది. ఆవల అయ్యగారి సోమేశ్వరరావుగారు చక్కని వీణాగాన మొనర్చి నపిదప సన్మానసంఘస్థాపకులగు ఘంటసాల నాగభూషణంగారు తమ స్వాగతోపన్యాసము చదివి సభ్యుల నాహ్వానించిరి. క్రొత్తపల్లి లక్ష్మయ్య, డాక్టరు భాగవతుల నరసింహశాస్త్రిగార్లు ప్రతిపాదింపగా శ్రీ గాయకసార్వభౌములు అధ్యక్షపీఠమధిష్ఠించిరి. సాహిత్య విశారద, విమర్శక శిరోమణి, శ్రీ కోన వేంకటరాయశర్మగారు సభా ప్రారంభ మొనర్చుచు, రజతోత్సవముయొక్క ప్రాముఖ్యమును గుర్తించియు, శ్రీ త్యాగరాజస్వామి కృతుల విశేషమును గూర్చియు, తమిళ 'ఇసైసభా' వారి యపభ్రంశపు తీర్మానములం గూర్చి యుచ్చరించి సభా ప్రారంభ మొనర్చిరి. ఆవల సభాధ్యక్షులకు శ్రీ త్యాగరాజ భక్తసభవారును, రవీంద్రకవి సమాజమువారును సన్మానపత్రము లర్పించి వెండిసరస్వతీ విగ్రహమును, వెండిగిన్నెను, అర్ధనూటపదాలు రూపాయలను సమర్పించి, నూతన వస్త్రములచేతను, ఖద్దరు సాలువతోడను, బహూకరించిరి. అధ్యక్షులు తమ యధ్యక్షోపన్యాసమొసంగి సభ్యులకు త్సాహమొసంగినవెనుక మంగిపూడి రామలింగశాస్త్రి, పండిత హరిదాసహంస, పాతూరి మధుసూదనరాయశాస్త్రి, కవిభూషణ-శతావధాని, కృత్తివెంటి వేంకటసుబ్బరావు ఎం. ఏ, గోనెల్ల శ్రీరామమూర్తిగార్లు సంగీత సాహిత్యములం గూర్చియు, త్యాగరాజకృతులను గుఱించియు ప్రసంగించిరి.

ఆ తర్వాత ఈ క్రిందితీర్మానము లుపపాదింపబడి యామోదింపబడిన తర్వాత సభాధ్యక్షులకును, సభా ప్రారంభకులకును, ఇతర విద్వాంసులకును, వందనము లర్పింపబడి కరతాళధ్వనులతో రాత్రి 7 గంటలకు రజతోత్సవ సభ ముగింపబడినది.

ఆ రాత్రి 7-30 గంటలకు సభాభవనమున 5,6 వేల శ్రోతల యెదుట శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతుల వారి పాటకచేరి జరిగి శ్రోతల నానందసాగరమున ముంచబడినది. ఈ కచేరికి గానసుధాకర, మంగళంపల్లి బాలమురళీకృష్ణుని (గాయకసార్వభౌముని శిష్యుడు) బాహులీన వాద్యమును, మహాదేవు రాధాకృష్ణరాజు (మార్దంగికాగ్రేసర, పొట్లూరి వీరరాఘవయ్యచౌదరిగారి శిష్యులు) గారి మృదంగ వాద్యమును జరిగినవి.

భోజనానంతరము అనగా 10½ గంటలకు పండిత హరిదాస హంస శ్రీ పాతూరి మధుసూదనరాయ శాస్త్రిగారిచే హరికథా కాలక్షేపము గావింపబడినది.

ఆంధ్రులకు ప్రత్యేక రేడియోస్టేషను నెలకొల్పవలెనని ప్రభుత్వమును కోరుతూ, అది లభించేవరకూ మద్రాసుస్టేషనులో నూటికి 80 వంతులు ఆంధ్రులకి అవకాశం లభ్యమయ్యేట్లు చెయ్యమనీ, తమిళ ఇసై సంఘంవారి తీర్మానములను రేడియో అధికారులు పాటించకూడదనీ, తమిళాంధ్రకన్నడ కేరళాది సంప్రదాయ సంగీత విద్వాంసులను హెచ్చరిస్తూనూ, సర్ విజయరాగారిని అభినందిస్తూనూ తీర్మానములు చేయబడినవి.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సమావేశం

ఫిబ్రవరి 5 వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యవర్గ సమావేశం నిడుబ్రోలు రామానీడు విద్యాలయంలో జరుగును. రాష్ట్ర, జిల్లా, రైతు సంఘముల పునరుద్ధరణ, ధాన్యం, ధరలు కంట్రోలు మొదలైన ముఖ్యవిషయములు చర్చించబడును గాన రాష్ట్రరైతుసంఘ సభ్యులెల్లరు హాజరుకా ప్రార్థన.

నన్నపనేని వెంకటసుబ్బయ్య, ఏజంటు-ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

కృష్ణాజిల్లా రైతు సంఘము

30 తేదీ సాయంత్రం 3 గంటలకు పామర్రు క్షేత్రములో కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యుల సమావేశము జరుగును అని పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డి, యేటెంటు కృష్ణాజిల్లా రైతు సంఘము వ్రాయుచున్నారు.

'కళకోసమే కళ అనటంలో అర్థంలేదు'

అభ్యుదయ సాహిత్యసభలలో ఆంధ్రకవయితల ఉపన్యాసాలు

తెనాలి, జనవరి 19:

తెనాలిలో భారత ట్యూటోరియల్ కాలేజీలో సారస్వత సంఘమువారి యాజమాన్యమున శ్రీ పెనుమర్తి కామేశ్వరరావుగారి అధ్యక్షతను సారస్వత మహాసభ జరిగినది. అభ్యుదయ సాహిత్యమును గురించి శ్రీ త్రిపురనేని గోపీచంద్‌గారు ఉపన్యసించిరి. "ప్రజాసాహిత్యమంటే ప్రజల అభివృద్ధి చేయగలదనిచ్చే సాహిత్యం. ఆయా పరిస్థితులలో నున్న ఆర్థిక విధానంవల్ల కష్టపడే ప్రజాసామాన్యం విముక్తి పొందటానికి సహాయపడే సారస్వతం ప్రజాసాహిత్యం, ఈ నాడు మనకు యిటువంటి సాహిత్యం కావాలి, కళకు ప్రయోజనంలేదు. కళకోసమే కళ అనటంలో అర్థంలేదు. మనం, మన పూర్వ చరిత్రను అర్థం చేసుకొని ముందుకు పోవటానికి ప్రయత్నించాలి. పూర్వులను నిందించటంగాని, పూర్వ సారస్వతంతో సంబంధం ఉండగూడదనుకోవడం గాని పొరపాటు. పూర్వ సారస్వతంలోని మంచిని తీసికోకుండా అభివృద్ధి లేదు".

బెజవాడ సారస్వత సభ

18 వ తేదీన సిటీ అభ్యుదయ రచయితల సంఘంవారు బెజవాడ రామమోహన లైబ్రేరీహాలులో శ్రీ పాటిబండ అప్పారావుగారి అధ్యక్షతను సభ జరిపినారు. బాపిరాజుగారు మాట్లాడుతూ "కళలు ప్రజల కొరకే పుట్టాయి. ప్రజలకోసమే అభివృద్ధి పొందుతాయి. పూర్వం నుంచీ కళలు మార్పు చెందుతూనే వస్తున్నాయి. నేటికాలంలో కళ కళకోసమే ననే వాదం బయలుదేరింది. ఆవాదం అర్థరహితమయినది. కళ కళకోసం పుట్టదు. తన చుట్టూవున్న పరిసరాల ప్రభావంగా పొందిన అనుభూతిని యేదో ఒక కళారూపంలో మానవుడే చిత్రిస్తాడు. మానవునిలో వున్న మహత్తరశక్తిని కళలద్వారా వ్యక్తీకరించాలి. అదే వుత్తమకళల లక్ష్యమవుతుంది. వీరేశలింగం మొదలైనవారు సలఘం అభ్యుదయంకోసం రచనలు చేశారు. ఆ తరువాత సవ్యసాహిత్య పరిమర్శద్వారా అభ్యుదయ భావాలు అందజేయబడ్డాయి. జాతీయ వుద్యమాభివృద్ధితోపాటు కళారూపాలు గూడా అభివృద్ధి పొందుతున్నాయి. యింకా అభివృద్ధిపొందుతాయి, చతుర్విధ పురుషార్థములను సాధించడంకోసం కళలు యెల్లప్పుడూ తోడ్పడాలి. ప్రజల కందుబాటులో వున్నప్పుడు కళలు అభివృద్ధి పొందుతాయి. కళలద్వారా ప్రజలు అభివృద్ధి పొందుతున్నారు." తరువాత అధ్యక్షులు మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యాన్ని యింకా ప్రజల మధ్యకు తీసుకు పోవాలనీ, ప్రజలకు కళలకు దగ్గర సంబంధం యేర్పరచే బాధ్యత అభ్యుదయ రచయితలపై వుందనీ అన్నారు.

అభ్యుదయ రచయితల సంఘ అభివృద్ధికొరకు సలహా

బెజవాడలో గత 20వ తేదీన జరిగిన ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్య నిర్వాహక వర్గసమావేశంలో నా 'మధూదయము' అనే కావ్యంలోని 'స్వాగతము' అను శీర్షిక క్రిందవున్న పద్యాలనుగురించి నాకూ వర్కింగుకమిటీకి అభిప్రాయభేదం వచ్చింది. వర్కింగుకమిటీవాదం తృప్తికరంగా లేకపోవటంవల్లా, నావాదమే సరియైనదని దృఢ విశ్వాసం ఉండటంవల్లా, స్వంతాభిప్రాయాలను చంపుకొని కమిటీ నిర్ణయానికి తలవూపటం యిష్టంలేక నాకమిటీ సభ్యత్వానికీ, సాధారణ సభ్యత్వానికీ రాజీనామా యిచ్చాను. మరునాటినుంచి ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి తదనుయాయులు నేను సంఘాశయాలకు వ్యతిరేకించాననీ, అభ్యుదయ సాహిత్యానికే ప్రతికూల భావం ప్రకటిస్తున్నాననీ దుష్ప్రచారం చేస్తున్నారు.

నేను వర్కింగుకమిటీలో ఉండటంవల్ల నే నాకు పెద్ద పేరూ యెక్కువ గౌరవం వచ్చినవట. వాటిని తీసివేయటానికే ఈవ్యర్థమైన ప్రచారం చేస్తున్నారట. నా వల్ల అభ్యుదయ రచయితల సంఘానికి ఏమైనా గౌరవంవచ్చిందేమో కాని దానివల్ల నాకు వచ్చింది హళ్ళీకి హల్లి సున్నాకు సున్న. ఏదో ఒక విషయంలో అభిప్రాయ భేదం రావటమే మహాపచార మవుతుందా? అభిప్రాయభేదం వచ్చినంత మాత్రాన యిటువంటి దుష్ప్రచారం సాగించటం సంఘానికి అనర్థదాయకమనీ, యితరకవులనూ రచయితలనూ ఆకర్షించే మార్గం యిది కాదనీ యిట్టి సంధాన వదలిపెట్టి శాంతంతో సహృదయత్వంతో ప్రవర్తించటం సంఘానికి శ్రేయోదాయకమనీ హెచ్చరిస్తున్నాను.

వట్టికోట అళ్వారుస్వామి,
ఆంధ్ర మహిళా గానసభ

రాజమహేంద్రవరం, ఆంధ్రమహిళా గానసభ ఏకాదశ వార్షిక మహోత్సవం 27, 28, 29, 30 తేదీలలో శ్రీమతి చుండూరు రత్నమ్మగారి అధ్యక్షతను జరుగుతుందని కార్యనిర్వాహకవర్గం తెలియచేస్తున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 26:—

చేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి పెద్ద రకం గ్రాన్యులేటెడ్) గ్రాన్యులేటెడ్ 71-0-0; బిగ్ పిక్ రకం 69-14-0 నుం 70-8-0 చేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంటి 500 పౌండుగలది) 1 కి పెద్ద రకం 163-0-0: ఎస్సెల్లర్ సేలర్ డాక్టుతోసహా 167-10-0 నుం 168-0-0; పెంకాయనూనె 38 పౌండుగలది 1 కి 19-4-9: కొబ్బరినూనె (సదరన్ రకం) 1100 కి 130-0-0. 150-0-0; తెంకాయ కొబ్బరిపరి 95-0-0. 105-0-0; ఆముదము (బిల్ డిలివరి) ఎస్సెల్లర్ పర్ ఇంగ్లీషు కాంటి 500 పౌండుగలది 1 వ రకం 210-0-0.

చక్కెర: కాస్టరు 48-8-9. 49-8-3.

బంగారు, వెండి: మదరాసు 1 కి (బోలు పర) రు. 49-5-0; మదరాసు 1 కి (ఫిలిగ్రీపని) 49-6-0; పెట్టా బంగారు టేలం 71-6-0; గోల్డు మోహరు॥ 1 కి 71-0-0; నీరువెండి దండు 100 కి (తెలి) 120-8-0; ఉలువెండి 1 కి 1-4-0.

స్వదేశీ మిల్లునూలు: జనపు పట్టుదరి బనబరు నూలు (5 పౌండు కట్ట) 64/2 నిప్పాన్ చలదరకం రు. 39-14-0; దుదుర నిల్లు నూలు 20" నెం. (10 పౌండు కట్ట) బూడిదరంగు 16-8 0; 40 నెం. (5 పౌండు కట్ట) బూడిదరంగు 12-5-0; 60 నెం. (5 పౌండు) బూడిదరంగు 22-4-0; 80 నెం. (5 పౌండు) 32-6-0.

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు

20 కంటోనియా (10 పౌ॥ కట్ట) 16-1-0; 20½ కంటోనియా (10 పౌ॥ కట్ట) 15-14-0; 40 నెం రాడుదేవ (10 పౌ॥) 24-4-0; 40 నెం కాటన్ (10 పౌండు) స్టాటలేదు; 60 నెం పడుసీడు (5 పౌండు) 23-2-0; 60 నెం యస్. కాటరి (1వ రకం) 22-8-0; 80 నెం పడుసీడు (5 పౌండు) 33-8-0; 80 నెం 32-8-0; 100 నెం పడుసీడు 43-0-0; బిగ్ యూనర రకాలు 38-0-0; 28 నెం (10 పౌ) స్టాటలేదు; 30 నెం (10 పౌ) 19-14-0; 32 నెం (10 పౌ) 20-14-0.

శ్రీ రఘువీరవైశ్య వ్యాయామ సంఘవార్షికోత్సవం

పేరాల, జనవరి 20:

మొన్న శ్రీ రఘువీరవైశ్య వ్యాయామ సంఘద్వితీయ వార్షికోత్సవం సంఘ ఆవరణయందు జరుపబడెను. ఉదయం శ్రీ గిల్లి సత్యనారాయణగారు వీరహనుమాన్ పతాకోత్సవం జరిపిరి. మధ్యాహ్నం 3 గం గ్రామసంకీర్తన గావింపబడినది. శ్రీకాకుళం పట్టాభిరాములుగుప్తగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. దుగ్గిరాల నారాయణశ్రేష్ఠిగారు సభను ప్రారంభించినారు. గుంటూరు శేషయ్యగుప్తగారి అధ్యక్షతను వ్యాయామ ప్రదర్శనసభ జరిగెను.

వ్యాయామావశ్యకత, సహకార పరిణామాభివృద్ధి, విజ్ఞాన ఆరోగ్యాది విషయముల గురించి ప్రముఖులు పలువురు ఉపన్యసించిరి.

సంఘసభ్యులు వ్యాయామ ప్రదర్శనం చేసిరి.

గుంటూరుజిల్లా పంచాయతీ బోర్డుల అవసరసమావేశము

బోర్డులకు కరుసగున్న ఇబ్బందులను గురించి ఆలోచించుటకుగాను ఫిబ్రవరి 1 వ తేది పగలు 1 గంటకు గుంటూరు అరండల్‌పేట జె. చంద్రమౌళి, అడ్వకేటుగారి భవనములో జిల్లా పంచాయతీల అవసర సమావేశము జరుపుటకు నిశ్చయించబడినదని ఆహ్వానసంఘంవారు వ్రాస్తున్నారు.

"గద్దోయమ్మ గద్దె"

సీత సంపన్నురాలు. అయితే నేమి సంతానసంపద సున్న. అమ్మలక్కలు చెప్పిన అన్ని కష్టములకు లోనైనది. మందులు తిన్నది. రక్షరేకులు కట్టించుకున్నది. పూజలు సలిపింది. ఉపవాసములు చేసింది. నోములు నోచింది. కాని ఫలితము కనుపడలేదు. భర్త సంతానంకోసం ఇంకొక వివాహము చేసుకొందామని ప్రయత్నిస్తున్నాడు.

సీతకు ఏమీతోచక వీధి అరుగుమీద కూర్చుని యోచిస్తూవుంటే, "గద్దోయమ్మ గద్దె" అనే కేక వినిపించింది. వెంటనే యెఱుకసానిని పిలిచి సోది అడిగింది. సోదిసాని పుల్లచేతికిచ్చి, పొట్టచూపించి, దక్షిణ దిక్కు చూపించింది. సీతకు అర్థమైంది. మరునాడే భర్తతోకూడా రామేశ్వరముచెళ్లి రామలింగస్వామిని భక్తితో పూజించింది. స్వామి సంతోషించి లోభ్ర ప్రసాదమును ఇచ్చినాడు. ఇదే పై చిత్రములో చూపించబడింది. సీత తిరిగి ఇంటికి వచ్చింది. సంతర్పణచేసింది. సంవత్సరం తిరగకుండానే నుమ్మడి పండులాంటి ఆడబిడ్డను కన్నది. మరుచటి సంవత్సరం మగబిడ్డను కన్నది.

ఇప్పుడు సీతకు నిరికితోడు సంతాన సంపద కూడా వున్నది. ఇక ఆమె సంతోష సౌఖ్యాలకేమి లోటు?

లోభ్ర అన్ని పాపులలోనుదొరుకును తెలుగు జిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:- శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.

కర్నూలుబోర్డు పాలకొల్లు మునిసిపాలిటీ

కర్నూలుబోర్డు, పాలకొల్లు మునిసిపలుసంఘము 1944 నవంబరు 1 వరకు కొనసాగవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి. జిల్లాకలెక్టరులు సంచారము చేయునపుడే గ్రామస్థులకు సహాయం చేయుటకు వీలుగా నుండుటకై వారిచ్చువచ్చినట్లు గ్రాంటులుయిచ్చే మొత్తం పరిమితి 1500 రూపాయలనుండి 2000 వరకు పెంచబడెను.

నవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రసనవిలాసిని యుక్తమైనదనుండు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గియుండు. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, కె. 4, నైనాలజారు, మద్రాసు.

ఏలూరు:—రావుస్ మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరరావు అండ్ కం., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—కాంతి మెడికల్ స్టోర్సు.
తాడికొండ:—సత్యేంద్ర డాక్టర్, పాలకొల్లు గారు.
బల్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రాక్టరుగారు.
తిరుపతి:—త్రివేణి మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్.
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

స్త్రీల ఉపయోగార్థం అగ్ని దగ్ధులు

స్త్రీలకు మైనపట్టు పట్టలు తగరపు

4-0 మాత్రలపట్టు 1-2-0
శాంపిల్ పాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

ప్లాస్టిక్సు, ట్రావెంగు వస్త్రాలకు వేసేటందుకు

మరియు కెమికో బెజవాడ. మద్రాస్ ½ అరుబాలవారికిస్థి ప్రత్యేకము.

ఒక మంత్రి పొగడ్త

Hon'ble Pandit Godavaris Misra, M.A., B.T.,

CUTTACK.

The 29th November 1943.

This is to say that Messrs Reddy & Company of Gopalapuram, East Godavari District, have an effective system of treatment for leprosy. Of late a woman patient, whom I know very well, has been under their treatment for leprosy and made rapid progress in a couple of months. She is still under their treatment. I am confident from the extent of progress she has made that she will come round in a few months. I can say that Messrs Reddy & Company deserve thanks from the public for what they have been doing in the matter of combating the worst enemy of mankind, namely, leprosy. The system of treatment deserves to be considered by people in the medical profession.

Minister,
Finance, Education, Development and Publicity.

కుష్ఠు, బొల్లి, వగైరా చికిత్సకు

రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు)

గోపాలపురం, తూ॥ గోదావరి.



ఏషియన్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్



జీవితము - అగ్ని - మోటారు భీమాలు

హెడ్ ఆఫీసు:—

ఏషియన్ బిల్డింగ్సు, బెలార్డు యెస్టేటు, బొంబాయి.

బ్రాంచి ఆఫీసు:—గాంధిసగర్, బెజవాడ.

Edited. Printed & Published by S. Sambhu Prasad at the Andhra-Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.